జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

**కావలెను**
స్నేహ గ్రూప్ విజయవాడ, గుంటూరు, వైజాగ్ హైదరాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. నెలకు రూ.15,000/- జీతం, ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును. ఆసక్తి గలవారు మీ వివరాలని ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315

సంపుటి 7 సంచిక 274 | హైదరాబాద్, డిసెంబరు 14 గురువారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

# పార్లమెంట్‌లో భద్రతా వైఫల్యం..

## టియర్ గ్యాస్ వదలిన దుండగులు



ఢిల్లీ : దేశ అత్యున్నత చట్టసభలో భద్రతా వైఫల్యం బయటపడింది. లోక్‌సభలోకి చొరబడ్డ ఇద్దరు దుండగులు టియర్ గ్యాస్ వదలడం కలకలం సృష్టించింది. నిందితుల్లో ఓ మహిళ కూడా ఉంది. ఈ షాకింగ్ ఘటనతో సభలోని ఎంపీలంతా ఉలిక్కిపడ్డారు. భయంతో బయటకు పరుగులు తీశారు. దీంతో వెంటనే లోక్‌సభను వాయిదా వేశారు స్పీకర్. లోక్‌సభ జరుగుతున్న సమయంలో విజిటర్స్ గ్యాలరీ నుంచి సభలోకి ఇద్దరు దుండగులు దూసుకొచ్చారు. షూ నుంచి టియర్ గ్యాస్ క్యాన్లను తీసి సభ్యులపై వదిలారు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఆ ఇద్దరు దుండగుల్ని అదుపులోకి తీసుకున్నారు. పార్లమెంట్‌పై అటాక్ చేస్తామంటూ ఖలీస్తాన్ తీవ్రవాదులు ఈమధ్యే హెచ్చరించారు. తాజాగా ఈ ఘటన జరగడంతో ఇది ఖలీస్తానీ వాళ్ల పనే అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పోలీసుల దర్యాప్తులో పూర్తి వివరాలు తెలియనున్నాయి. 2001లోనూ సరిగ్గా ఇదే రోజు పార్లమెంట్‌పై అటాక్ జరిగింది.

## భద్రతా వైఫల్యం నాదే..

### సమగ్ర విచారణ చేస్తున్నాం: స్పీకర్

లోక్ సభలో నేడు దాడి జరగడం పట్ల స్పీకర్ ఓం బిర్లా ఆవేదన వ్యక్తం చేశారు.. నిండు సభలో జరిగిన దాడి పూర్తిగాభద్రతా వైఫల్యంగా భావిస్తున్నామని, దానికి తానే బాధ్యత వహిస్తానని పేర్కొన్నారు.. దాడి అనంతరం తిరిగి ప్రారంభమైన లోక్ సభలో భద్రతా వైఫల్యంపై సభ్యులు ప్రశ్నల వర్షం కురిపించారు.. దీనిపై చర్చ జరగాల్సిందేనని పట్టుబట్టారు.. దీనిని ఆయన సమాధానం చెబుతూ, "లోక్‌సభ లోపల ఇద్దరు దుండగులు, బయట మరో ఇద్దర్ని అదుపులోకి తీసుకున్నాం. వారి దగ్గరున్న వస్తువులను స్వాధీనం చేసుకున్నాం. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపడుతాం. ఆ పూర్తి బాధ్యత నాదే. నిందితులు వదిలింది కేవలం సాధారణ పొగే అని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. దాని గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అయితే, నిందితులు వదిలిన గ్యాస్ ఏమిటనే దానిపై సమగ్ర విచారణ జరుపుతాం. దీనిపై ఈ సాయంత్రం సమావేశం నిర్వహిస్తాం. సభ్యుల ఆందోళనలను పరిగణనలోకి తీసుకుంటాం" అని వెల్లడించారు. ప్రతికూల పరిస్థితులు ఎదురైనా సరే.. సభ సజావుగా నిర్వహించడం మనందరి బాధ్యత అని స్పీకర్ అన్నారు. (మిగతా 2లో..)

# పార్లమెంట్ నమూనాలో అసెంబ్లీ: సీఎం రేవంత్‌రెడ్డి

## నేటి నుండి శీతాకాల అసెంబ్లీ సమావేశాలు



హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ పార్లమెంట్ నమూనాలో ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. శాసన సభ, శాసన మండలి ఒకేచోట ఉంటాయని తెలిపారు. శాసన సభ, మండలి మినహా మరే ఇతర భవనాలు అసెంబ్లీ ప్రాంగణంలో స్పష్టం చేశారు. ఇప్పుడు ఉన్న చెట్లను తొలగించకుండా మరింత గ్రీనరీ పెంచవలసి ఉందన్నారు. అసెంబ్లీకి కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. రైల్వే గేట్‌కు ఆనుకొని ఉన్న ప్రహరీ గోడ ఎత్తు పెంచవలసి ఉందన్నారు. సభ్యులు ఉదయం పూట వాకింగ్ చేసుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించినట్లు వెల్లడించారు.

## డిసెంబర్ 30న ఏటిపి పార్టీ ప్రజా అంకితసభను విజయవంతం చేయండి: కటికల రవికుమార్



విజయవాడ(ప్రజాపాలన ప్రతినిధి):అణగారిన వర్గాలకు రాజ్యాధికారం దక్కాలన్న లక్ష్యంతో ప్రారంభమైన ఆల్ తెలుగు ప్రజాపార్టీ(ఏ టి పి పార్టీ)ని ప్రజలకు అంకితం చేయడం కోసం మంగళగిరి లోని హ్యాపీ రిసార్ట్స్ లో సభను ఏర్పాటు చేస్తున్నామని ఏ టి పి పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కటికల రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏ.పి స్టేట్ కన్వీనర్ నమ్మి అప్పారావు యాదవ్, ఫైనాన్స్ ప్లానింగ్ సెక్రటరీ జి. ఉమా మహేశ్వర రావు,కందుల చందు తదితరులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 30 న జరిగే ప్రజా అంకితసభలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పార్టీ నాయకులు,కార్యకర్తలు లీడర్స్ అందరు పెద్ద ఎత్తున పాల్గొని ఈ సభను విజయవంతము చేయవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యత్వ పెరుగుదల,ప్రజా సమీకరణకు సన్నద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు.

# స్పీకర్ ఏకగ్రీవం

## తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్.. ఏకగ్రీవంగా ఎన్నిక..



హైదరాబాద్: తెలంగాణ సభాపతిగా గడ్డం ప్రసాద్ కుమార్ ఎంపిక ఏకగ్రీవమైంది. స్పీకర్‌గా ఆయన పేరును కాంగ్రెస్ ప్రతిపాదించగా ప్రతిపక్ష బీఆర్ఎస్ మద్దతు తెలిపింది. గడువు ముగిసే సమయానికి ఒకే నామినేషన్ దాఖలవడంతో స్పీకర్‌గా ప్రసాద్ కుమార్ ఎన్నిక ఖాయమైంది. నేడు అధికారికంగా ప్రకటించనున్నారు.అసెంబ్లీ ప్రాంగణంలో అధికార, ప్రతిపక్ష సభ్యులు.. గడ్డం ప్రసాద్‌కు సంపూర్ణ మద్దతు తెలిపారు. సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలతో కలిసి నామినేషన్ వేసేందుకు వెళ్లారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. నామినేషన్ పత్రాలపై బీఆర్ఎస్ తరపున కేటీఆర్, ఎమ్మెల్యే కాలె యాదయ్య సంతకం చేశారు. గడ్డం ప్రసాద్‌కు అభినందనలు తెలిపారు.అసెంబ్లీ స్పీకర్‌గా ప్రసాద్ కుమార్ ఎన్నికను గురువారం ఉదయం సభలో ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఓవైసీ ప్రకటించనున్నారు. అనంతరం, అన్ని పక్షాల నేతలు.. గడ్డం ప్రసాద్‌ను స్పీకర్ స్థానంలో కూర్చోబెడతారు. శుక్రవారం ఉభయ సభలను ఉద్దేశించి.. గవర్నర్ ప్రసంగం ఉంటుంది. ఆ మరుసటి రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ ఉంటుంది.

## అసలు ఆట ఇప్పుడే మొదలైంది..

### కాంగ్రెస్ ప్రభుత్వానికి కేటీఆర్ హెచ్చరిక



హైదరాబాద్: అసలు ఆట ఇప్పుడే మొదలైందంటూ కాంగ్రెస్ ప్రభుత్వానికి హెచ్చరికలు పంపారు మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. సాధ్యం కాని హామీలిచ్చి ప్రజలను కాంగ్రెస్ మభ్యపెట్టిందని మండిపడ్డారు. ప్రభుత్వాన్ని ఎలా నడుపుతారో ఇప్పుడు చూస్తామన్నారు. అసెంబ్లీలో మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన కేటీఆర్.. కాంగ్రెస్‌పై ప్రశ్నల వర్షం కురిపించారు. అధికారంలోకి వచ్చిన 2 రోజుల్లోనే రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్న రాహుల్ గాంధీ ఇప్పుడు ఎక్కడున్నారని ప్రశ్నించారు కేటీఆర్. మొదటి మంత్రివర్గంలోనే 6 గ్యారంటీలకు చట్టబద్దత తెస్తామన్న హామీ ఏమైందని నిలదీశారు. మొన్నటివరకు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసిన కాంగ్రెస్ పార్టీకి గట్టిగానే కౌంటర్ ఇచ్చారు కేటీఆర్. "హామీలివ్వడం కాదు వాటిని అమలు చేయడం ముఖ్యం. ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఆ బరువు వాళ్లకు తెలియాలి. ఓ ఎమ్మెల్యే మా నియోజకవర్గంలో 45వేల ఉద్యోగాలిస్తామని చెప్తున్నాడు. ఎలా ఇస్తారు అంటే ఇస్తామని చెప్తున్నాడు. (మిగతా 2లో..)

## రేవంత్ తో హైదరాబాద్ సిపి భేటి



హైదరాబాద్ : సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్ నూతన కమిషనర్ కొత్తకోట శ్రీనివాస రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిపి ముఖ్యమంత్రికి పూల బోకే ఇచ్చి అభినందిచారు.. ఆ ఇద్దరూ కొత్త సేపు లా అండ్ ఆర్డర్ పై ముచ్చటించుకున్నారు.. ఇది ఇలా ఉంటే హైదరాబాద్ కమిషనర్‌గా నియమితులైన శ్రీనివాస రెడ్డి నేటి ఉదయం కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.. ఈ కార్యక్రమానికి పలువురు అధికారుల హాజరై కొత్త సిపి కి శుభాకాంక్షలు తెలిపారు..

## ఈనెల 18న శీతాకాల విడిదికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



హైదరాబాద్ : శీతాకాల విడిది నేపథ్యంలో ఈ నెల 18న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ రానున్నారు. ఐదు రోజుల పాటు ఆమె బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో బస చేయనున్నారు.ఆమె తిరిగి 23వ తేదీన ఢిల్లీకి వెళ్లనున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి.. రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై సమీక్షించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయం చేసుకోని, తగిన ఏర్పాట్లు చేయాలని సీఎస్ సూచించారు. పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా తగు చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

## ముందస్తు బెయిల్ పిటిషన్ వేసిన తలసాని మాజీ ఓఎస్డీ కల్యాణ్




హైదరాబాద్: పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో దస్త్రాలు మాయం కేసులో తలసాని మాజీ ఓఎస్డీ కల్యాణ్ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేశారు. ఈనెల 9న తనపై నాంపల్లి పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై వివరణ ఇవ్వాలని కోరుతూ పోలీసులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ముందస్తు బెయిల్ పిటిషన్పై విచారణను ఈనెల 16కి వాయిదా వేసింది. మాసబ్ట్యాంక్ పశుసంవర్ధకశాఖ కార్యాలయంలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఓఎస్డీ కల్యాణ్ ఛాంబర్ ఉంది. డిసెంబర్ 8న సాయంత్రం కిటికీ గ్రిల్స్ తొలగించి కొందరు కార్యాలయంలోకి ప్రవేశించారు. అక్కడి నుంచి కీలక పత్రాలు, కంప్యూటర్లలోని హార్డిస్కు ఎత్తుకెళ్లినట్టు సామాజిక మాధ్యమాల్లో వీడియోలు హల్చల్ చేశాయి. అదే రోజు రాత్రి అక్కడ వాచ్మన్గా పనిచేస్తున్న ఎం.లక్ష్మయ్య ఆ కార్యాలయ తాళాలు తీసి ఉండటం గమనించారు. అనుమానం వచ్చి చూడగా లోపల ఫైళ్లు, కంప్యూటర్లు, బీరువాలు చిందరవందరగా కనిపించాయి... మాజీ మంత్రి తలసాని ఓఎస్డీ కల్యాణ్, కంప్యూటర్ ఆపరేటర్ మోహన్, ఎలీజాన్, వెంకటేష్, మరో ఇద్దరు ఎటువంటి అనుమతి లేకుండా కార్యాలయంలోకి ప్రవేశించారని లక్ష్మయ్య నాంపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కొన్ని పత్రాలు మాయమయ్యాయని పశుసంవర్ధకశాఖ అధికారులు మధ్య మండలం డీసీపీ శ్రీనివాస్కు తెలపగా.. ఆయన కార్యాలయాన్ని పరిశీలించారు





## అంగన్ వాడిలో 6 నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన

మంచిర్యాల టౌన్, డిసెంబర్ 13, ప్రజాపాలన : జిల్లా కేంద్రంలోని అశోక్ రోడ్ సెక్టార్ రాజీవ్ నగర్ – 2 అంగన్ వాడి కేంద్రంలో 6 నెలలు నిండిన పిల్లలకు బుధవారం అన్న ప్రాసన, రెండున్నర సంవత్సరాలు నిండిన పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్ వాడి సూపర్ వైజర్ రమ మాట్లాడుతూ 30 నెలలు నిండిన పిల్లల పేర్లు అంగన్ వాడి లో నమోదు చేయాలని తల్లులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీచర్ మాధవి, ఆయా ఫర్జానా బేగం, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ లపై చర్యలు తీసుకోవాలి

**సిపిఎం సభ్యులు దినకర్, కార్తీక్**



ఆసిఫాబాద్ జిల్లా డిసెంబర్ 13 (ప్రజాపాలన,ప్రతినిధి) : ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ లపై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా ఉపాధి కల్పన అధికారి రవి కృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గోడిసెల కార్తీక్ లు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న19 ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలలో దాదాపు 10కి పైగా ఏజెన్సీలకు జిల్లా కేంద్ర పరిధిలో కార్యాలయాలు లేవని, దీనివలన సంబంధిత ఏజెన్సీల ద్వారా నియమితులైన ఉద్యోగులకు ఏదైనా సమస్య వస్తే కార్యాలయం ఎక్కడో తెలియక ఫోన్ ద్వారా తెలుసుకోవలసి వస్తుందని అన్నారు. అంతేకాకఉద్యోగులకు చెల్లించవలసిన ఈఎస్ఐ, పీఎఫ్, డబ్బులు ఏజెన్సీలు చెల్లించడం లేదని, దీనివలన ఉద్యోగుల కుటుంబాలకు ఏదైనా అనారోగ్య సమస్యలు వస్తే స్వతహాగా డబ్బులు ఖర్చు చేసి వైద్యం తీసుకోవడం జరుగుతుందన్నారు. కావున ఔట్సోర్సింగ్ ఏజెన్సీ లపై విచారణ జరిపి చర్య తీసుకోవాలని కోరారు.

## అసలు ఆట ఇప్పుడే మొదలైంది..

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏనాడూ పద్దు మీద చర్చ జరగలేదు. కానీ, మేము ఏటా పద్దులపై శ్వేత పత్రం విడుదల చేశాం. ప్రతి ఏడాది పీఏసీ, కాగ్ రిపోర్ట్స్ ఇచ్చాం. రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసి మాకు ఇచ్చారని కాంగ్రెస్ వాళ్లు చెప్తారు. రేపు గవర్నర్ ప్రసంగంలో ఇదే పాత చింతకాయ పచ్చడి చెప్పిస్తారు. ఇచ్చిన హామీలు చాలా ఉన్నాయి. వాటిని అమలు చేయించేంత వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిద్రపోనివ్వం" అంటూ అధికారపార్టీకి వార్నింగ్ ఇచ్చారు కేటీఆర్.

# జాతీయ స్థాయిలో "అతి విశిష్ట రైలు సేవ పురస్కార్ - 2023" పేరిట ఏడు అవార్డులు సాధించిన దక్షిణ మధ్య రైల్వే సిబ్బంది



సికింద్రాబాద్: దక్షిణ మధ్య రైల్వే ఉద్యోగులు "అతి విశిష్ట రైలు సేవ పురస్కార్ – 2023" పేరిట ఏడు అవార్డులను సాధించడం ద్వారా జోన్ మరోసారి జాతీయ స్థాయిలో సత్తా చాటుకుంది. వారికి ఈ అవార్డులను 15 డిసెంబర్ 2023 న న్యూఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి కార్యక్రమంలో గౌరవనీయులైన రైల్వే మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ చేతుల మీదుగా ప్రదానం చేయబడుతాయి.

అవార్డులు పొందిన ఏడుగురు ఉద్యోగుల వివరాలు ఈ క్రింద విధంగా ఉన్నాయి .

1. శ్రీ డిఎస్ రామారావు , డిప్యూటీ చీఫ్ ఇంజనీర్, కన్స్ట్రక్షన్, కాజీపేట , దక్షిణ మధ్య రైల్వే.

కాజీపేట – బల్హార్షా మధ్య వివిధ సెక్షన్ ల లో మూడవ లైన్ పనులను పూర్తి చేసి ప్రారంభించే సమయములో 9 యార్డ్ ల ప్రధాన పునర్నిర్మాణంలో మరియు నాన్ ఇంటర్‌లాకింగ్ సమయంలో 245 టర్న్అవుట్‌లు చొప్పించబడడంలో /తొలగించబడడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. విజయవాడ – కాజీపేట సెక్షన్‌లోని కొండపల్లి మరియు నార్త్ వెస్ట్ బ్లాక్ హట్ మధ్య 3 వ లైన్ పనులను పూర్తి చేసి ప్రారంభించడంలో కూడా ఆయన కీలక పాత్ర పోషించారు. ఆయన ఆద్వర్యంలో మానేర్ నది మీదుగా ఒక ముఖ్యమైన వంతెన నెం. 66 రికార్డు సమయంలో పూర్తి చేశారు. 3 వ లైన్ యొక్క అన్ని నాన్ ఇంటర్‌లాకింగ్ పనులు సమర్ధవంతంగా ప్రణాళికతో సాధ్యమైనంత తక్కువ వ్యవధిలో వేగ పరిమితులను జాగ్రత్తగా సడలించి పనులు ప్రారంభించి పూర్తిచేయడం జరిగింది. అతని అంకితభావం, కృషి, ఖచ్చితమైన ప్రణాళిక మరియు సమర్ధవంతమైన పని కారణ%శీ%గా, కీలకమైన విభాగాలలో లక్ష్యాల ప్రకారం మూడవ లైన్ పనులను ప్రారంభించి, దక్షిణ మధ్య రైల్వే చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా మూడవ లైన్ పనులను పూర్తి చేసి ప్రారంభించగలిగారు .

2. సి. ఎచ్. దినేష్ రెడ్డి, సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, ట్రాక్షన్ రోలింగ్ స్టాక్, ఎలక్ట్రిక్ లోకో షెడ్, విజయవాడ, దక్షిణ మధ్య రైల్వే

విజయవాడలోని ఎలక్ట్రిక్ లోకో షెడ్కు ఇన్చార్జిగా ఉన్నారు. అవాంతరాలు లేని రైలు కార్యకలాపాలను నిర్ధారించడానికి, లోకోమోటివ్ల భద్రత మరియు విశ్వసనీయతను మెరుగుపరచడంపై ఆయన దృష్టి సారించారు. ఆయన సాంప్రదాయ లోకోమోటివ్లలో" ట్రాక్షన్ మోటార్ డ్రాపింగ్ డిటెక్షన్ సిస్టమ్ (టి.ఎమ్.డి డి.ఎస్.)"ను రూపొందించి అమలు చేశారు. డబ్ల్యు.ఏ.పి 4 లోకోమోటివ్లలో "కవచ్" ఆన్-బోర్డ్ పరికరాలను అమర్చడంలో కూడా వారు కీలక పాత్ర పోషించారు. విజయవాడలోని ఎలక్ట్రిక్ లోకో షెడ్లో 3 ఫేజ్ లోకో నిర్వహణ సజావుగా ప్రారంభించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు.

3. శ్రీ మల్లెల శ్రీకాంత్ , డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ / సికింద్రాబాద్ / దక్షిణ మధ్య రైల్వే (ప్రస్తుతం రైల్వే బోర్డ్ లో డిప్యూటీ డైరెక్టర్ / ఫ్రైట్ %డ% ఫెర్టిలైజర్ ).

శ్రీ మల్లెల శ్రీకాంత్, డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ గా ఎన్.ఎమ్.ఎన్.ల ద్వారా ఆటోమేటెడ్ హెచ్చరికలతో మొబైల్ ఆధారిత ప్లాట్‌ఫారమ్ ద్వారా రైలు ఈవెంట్‌ల డిజిటల్ ప్రసారాన్ని అభివృద్ధి చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. దీనిద్వారా సైడింగ్‌ల వద్ద లోడింగ్ స్థితి గతులను గుర్తించడంలో మరియు సరుకు రవాణా రైళ్లను వాస్తవ సమయములో పర్యవేక్షణ చేయడంలో సహాయపడింది తద్వారా సరుకు రవాణా రైళ్లను సకాలములో నడవడానికి దోహదంచేసింది. ఆయన భారతీయ రైల్వేలో జీరో బేస్డ్ టైమ్ టేబుల్‌ని అభివృద్ధి చేయడంలో పాల్గొన్న బృందంలోకూడా కీలక పాత్రను పోషించారు. బాక్స్ఎన్ వ్యాగన్ల లోపాలను గుర్తించడంలో సహాయపడే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత కెమెరా సిస్టమ్‌ను అమలు చేయడంలో కూడా భాగమయ్యారు. దీనితో పాటు , ఆయన రైలు ద్వారా క్లిష్టమైన మందులు మరియు అవసరమైన వస్తువుల తరలింపును సులభతరం చేసే ప్రధాన బృందంలో కూడా ఉన్నారు. ఆయన పార్శిల్ ఛార్జీల కాలిక్యులేటర్ ను అభివృద్ధి చేయడమేకాకుండా రైల్ యాత్రి సేవా అప్లికేషన్ కోసం బ్లూ ప్రింట్‌ను కూడా అభివృద్ధి చేశారు.

4. శ్రీ సి శివకుమార్ కశ్యప్ , డివిజనల్ సిగ్నల్ మరియు టెలికమ్యూనికేషన్ ఇంజనీర్, సికింద్రాబాద్ :

దక్షిణ మధ్య రైల్వే చేపట్టిన కవచ్ ప్రాజెక్టుల పూర్తికి శ్రీ సి. శివ కుమార్ విశేష కృషిని అందించారు. దక్షిణ మధ్య రైల్వేలోని హైదరాబాద్ మరియు గుంతకల్ డివిజన్లలో 500 కంటే ఎక్కువ రూట్ కిలోమీటర్ లలో కవచ్ విస్తరణలో కీలక పాత్రను పోషించారు. "డైరెక్ట్ ఈ కవాచ్" ఇంటర్‌ఫేస్ విస్తరణలో కూడా ఆయన కీలక పాత్రను పోషించారు, తద్వారా 13 రూట్ కిలోమీటర్ల యొక్క ఆటో సెక్షన్‌తో సహా 100 రూట్ కిలోమీటర్ల కవర్ చేసే 10 స్టేషన్‌లలో కవ చ్ యొక్క త్వరిత విస్తరణకు దారితీసింది. దీనితోపాటు ఆయన దాదాపు 25 ప్రదేశాలలో కవచ్‌లో తలెత్తిన పరిణామాల యొక్క కఠినమైన పనిని చేపట్టి విజయవంతంగా పూర్తి చేశారు .

5. శ్రీమతి టి.ప్రత్యూష మహిళా సబ్-ఇన్స్పెక్టర్, రైల్వేరక్షక దళం , నిజామాబాద్ :

ఆమె నిజామాబాద్ లోని రైల్వేరక్షక దళంలో సబ్-ఇన్స్పెక్టర్ గా పనిచేస్తూ హత్య కేసులో ఇద్దరు నేరస్థులను పట్టుకోవడంలో ఆమె కీలక పాత్ర పోషించారు. ఒక హత్య కేసు మరియు ఒక అత్యాచారం కేసును గుర్తించడంలో ఆమె ప్రధాన పాత్రను పోషించడమెకాకుండా మానవ అక్రమ రవాణాలో పాల్గొన్న నేరస్థులను గుర్తించడంలో ఆమె కీలక పాత్ర పోషించారు. ఆమె ప్రయాణీకుల వస్తువులను దొంగిలించిన ఒక నేరస్థుడిని కూడా పట్టుకుని రూ. 1.25 లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు .

6. శ్రీ. టి. నటరాజన్ , ముఖ్య టిక్కెట్ ఇన్స్పెక్టర్/సీనియర్ డి. సీ. ఎమ్ .స్క్వాడ్/ సికింద్రాబాద్ :

సికింద్రాబాద్ లోని సీనియర్ డి.సీ.ఎమ్.స్క్వాడ్ లో ముఖ్య టిక్కెట్ ఇన్స్పెక్టర్ గా తన అవిరామ మరియు అంకిత ప్రయత్నాలతో టిక్కెట్ చెకింగ్‌లో అత్యుత్తమ పనితీరును కనబరిచారు. ఆయన క్షుణ్ణంగా తనిఖీలు చేసి టిక్కెట్లు లేని మరియు అనధికార ప్రయాణాలను నియంత్రించారు. సికింద్రాబాద్ డివిజన్ 2022–23 సంవత్సరానికిగాను అత్యధిక టిక్కెట్ చెకింగ్ ఆదాయాలను ఆర్జించడములో వీరి పాత్ర చాలా ఉంది . శ్రీ నటరాజన్ జనవరి నుండి డిసెంబర్ 2022 మధ్య కాలంలో 12021 కేసులను గుర్తించి ?1.1 కోట్ల ఆదాయాన్నిసంపాదించారు. వారు డ్యూటీలో ఉన్నప్పుడు అనేక ప్రయాణీకుల ఫిర్యాదులను పరిష్కరించారు.

7. శ్రీ. వీ. వీ.రంగయ్య , ట్రాక్ మెయింటెయినర్ గ్రేడ్ – %×% (గేట్‌మ్యాన్),సీనియర్ సెక్షన్ ఇంజనీర్/పి.వే / బీదర్

శ్రీ. వీ. వీ.రంగయ్య 05.07.2022న లెవెల్ క్రాసింగ్ నెం.60/%జు%లో గేట్‌మ్యాన్‌గా పనిచేస్తున్నప్పుడు, ఒక డి.సీ.ఎమ్. వాహన డ్రైవర్ అతి వేగంతో వచ్చి గేట్‌ని ఢీకొట్టి లోనికి ప్రవేశించి మరో పక్క గేట్ బూమ్ వద్ద ఆగాడు. శ్రీ. వీ. వీ.రంగయ్య సమయస్ఫూర్తితో వెంటనే బ్యానర్ జెండాను ట్రాక్‌లో ఉంచుతూ రెడ్ హ్యాండ్ సిగ్నల్ చూపిస్తూ రైలు సమీపించే వైపు పరుగెత్తారు. ఆయన తక్షణ అప్రమత్తత కారణంగా, లోకో పైలట్ బ్యానర్ ఫ్లాగ్‌ను చూసి బ్రేక్‌లను వేశాడు. డి.సీ.ఎమ్ వ్యాన్‌తో డాషింగ్ ప్రభావాన్ని తగ్గించారు . ఆయన సత్వర చర్య కారణంగా అతనికి అవార్డు లభించింది.

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్ అవార్డు గ్రహీతలందరినీ అభినందించారు మరియు జోన్‌కు మంచి గుర్తింపు తెచ్చినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ తరహా అవార్డులు ఉద్యోగుల మనోధైర్యాన్ని పెంపొందిస్తాయని, సిబ్బంది మరింత కష్టపడి పనిచేసేలా స్ఫూర్తినిస్తాయని ఆయన పేర్కొన్నారు .

# భద్రతా వైఫల్యం నాదే..

(మొదటి పేజీ తరువాయి)

**దాడి ఎలా జరిగిందంటే..**

కాగా, లోక్‌సభలో ప్రశ్నోత్తర సమయంలో లోక్‌సభలో ఇద్దరు దుండగులు కలకలం సృష్టించారు. సందర్శకులు కూర్చునే గ్యాలరీ నుంచి ఓ వ్యక్తి సభలోకి దూకగా.. మరో వ్యక్తి గ్యాలరీ వద్ద ఒకరకమైన గ్యాస్‌ను వదిలి భయభ్రాంతులకు గురిచేశాడు. అదే సమయంలో పార్లమెంట్ భవనం వెలుపల మరో ఇద్దరు రంగుల పొగలు వదిలారు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఈ నలుగుర్ని అరెస్టు చేశారు. కాగా, ఈ గ్యాస్ కేవలం రంగు వెదజల్లుతుందని, దీని వల్ల ఎటువంటి ప్రమాదం లేదని లోక్ సభ భద్రతా సిబ్బంది ప్రకటించారు..

**మైసూరు ఎంపి సిఫార్స్ లేఖలతో..**

ఆ ఇద్దరు దుండగులను సాగర్ శర్మ, మనోరంజన్ డి గా గుర్తించారు. అధికారులు వారి వివరాలు వెల్లడిస్తూ.. నిందితులు మైసూర్–కొడగు ఎంపీ ప్రతాప్ సింహా ద్వారా పార్లమెంట్ లోకి ప్రవేశించడానికి పాస్ లు పొందారని సమాచారం. నిందితులను శంకర్ లాల్ శర్మ కుమారుడు సాగర్ శర్మ, డి దేవరాజ్ కుమారుడు డి మనోరంజన్ (35)గా గుర్తించినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. పార్లమెంటు వెలుపల అదుపులోకి తీసుకున్న వారిలో మహిళ నీలంగా , యువకుడు అమోల్ షిండేగా గుర్తించారు. దుండగుల గురించి పోలీసు వర్గాలు పరిమిత సమాచారాన్ని విడుదల చేశాయి. అయితే, మనోరంజన్ మైసూరుకు చెందినవాడనీ, మైసూర్ వివేకనంద యూనివర్సిటీ లో కంప్యూటర్ సైన్సెస్ లో గ్రాడ్యుయేట్ అని సమాచారం.కాగా , ఈ నలుగురు సిఫార్స్ లేఖలు పొందిన ఆ ఎంపిని కూడా అధికారులు ప్రశ్నిస్తున్నారు.. దీనిపై సమగ్ర ప్రకటన త్వరలోనే విడుదల చేస్తామని స్పీకర్ ప్రకటించారు.. ఈ ఇద్దరు నిందితులు దాడి చేసిన సమయంలో ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షాలు మధ్య ప్రదేశ్, చత్తీస్ గడ్ పర్యటనలో ఉన్నారు.. దాడి విషయం తెలిసిన వెంటనే ప్రధాని హోం కార్యదర్శికి, పార్లమెంట్ భద్రతా దళం చీఫ్ కు ఫోన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు..

**అప్పుడు వాజ్ పేయ్ హయాంలో, ఇప్పుడు మోడీ ప్రభుత్వంలో..**

పాత పార్లమెంట్ భవనంపై ఉగ్రదాడి జరిగి 22 ఏళ్లు పూర్తయింది. వాజ్ పేయ్ ప్రధానిగా ఉన్న సమయంలో 2001 డిసెంబర్ 13వ తేదిన జరిగింది.. ఆ సంఘటన జరిగి సరిగ్గా 22 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా మోడీ ప్రభుత్వంలో ఈ దాడి జరగడం సంచలనం సృష్టించింది.

**22 ఏళ్ల క్రితం ఏం జరిగింది..**

22 సంవత్సరాల క్రితం కూడా ఇదే రోజున పార్లమెంట్ పై దాడి జరిగింది. యావత్ దేశాన్ని కదిలించిన భయంకరమైన ఉగ్రదాడిని చూసింది. 2001 డిసెంబరు 13న జరిగిన ఆనాటి భయానక ఘటన ఇప్పటికీ దేశ ప్రజల మదిలో మెదులుతూనే ఉంది. అదే రోజు మళ్లీ నేడు పార్లమెట్ లో గ్యాస్ దాడి కలకలం రేపుతోంది. పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాద సంస్థలైన లష్కరే తోయిబా (ఎల్ఈటీ), జైషే మహ్మద్ (జేఈఎం)లకు చెందిన ఐదుగురు ఉగ్రవాదులు హోం మంత్రిత్వ శాఖ, పార్లమెంట్‌కు చెందిన నకిలీ పత్రాలతో చొరబడ్డారు. ఎకె 47 రైఫిళ్లు, గ్రెనేడ్ లాంచర్లు, పిస్టల్స్, గ్రెనేడ్‌లతో ఉగ్రవాదులు పార్లమెంటు ప్రాంగణం చుట్టూ మోహరించిన భద్రతా వలయాలను ఛేదించారు. వారు కారును లోపలికి నడిపించగా, సిబ్బందిలో ఒకరైన కానిస్టేబుల్ కమలేష్ కుమారి యాదవ్‌కు వారి కదలికపై అనుమానం వచ్చింది. అయితే ఉగ్రవాదులు యాదవ్‌పై కాల్పులు జరిపారు. దాదాపు 11 సార్లు కాల్పులు జరిపారు. . యాదవ్‌ను హతమార్చిన తర్వాత ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరుపుతూ ముందుకు సాగారు. దాదాపు 30 నిమిషాల పాటు జరిగిన ఈ భయానక ఘటనలో మొత్తం తొమ్మిది మంది మృతి చెందగా, 18 మంది గాయపడ్డారు.

## కేబినెట్ విస్తరణ.. రేవంత్‌పై పెరుగుతున్న ఒత్తిడి..!



హైదరాబాద్:తెలంగాణ కేబినెట్‌లో మరో 6 బెర్తులు ఖాళీగా ఉన్న విషయం తెలిసిందే. ఈ ఆరు స్థానాల కోసం కాంగ్రెస్‌లో తీవ్ర పోటీ నెలకొంది. ఇతరుల కోసం సీటును వదులుకున్న నేతలు, పార్టీకి ఏళ్లుగా సేవలందిస్తున్న సీనియర్లు మంత్రి పదవి కోసం ఆశ పడుతున్నారు. దీంతో సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. డిసెంబర్ 7న సీఎం రేవంత్ రెడ్డితో పాటు 11 మంది ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. కేబినెట్‌లో మిగిలిన ఆరు స్థానాల కోసం దాదాపు 12 మందికిపైగా నేతలు పోటీ పడుతున్నారు. అసెంబ్లీ స్థానాలను ఇతరులకు వదులుకున్న నేతలు, ఎన్నికల్లో ఓడిన ప్రముఖ లీడర్లు, ఏళ్ల తరబడి పార్టీకి సేవలందిస్తున్న సీనియర్ నేతలు కేబినెట్‌లో బెర్త్ కోసం లాబీయింగ్ స్టార్ట్ చేశారు. వరుసగా రెండు, మూడు సార్లు ఓడిన నేతలు సీనియర్లు అయినప్పటికీ.. వారికి కేబినెట్‌లో స్థానం ఇవ్వకూడదని ఓ వర్గం డిమాండ్ చేస్తోంది. ఈ డిమాండ్ కారణంగానే మాజీ మంత్రి షబ్బీర్ అలీని మంత్రి వర్గంలోకి తీసుకోలేదని తెలుస్తోంది. అయితే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున ఒక్క ముస్లిం అభ్యర్థి కూడా గెలవలేదు. దీంతో కేబినెట్‌లో బెర్తు కోసం మహ్మద్ అజారుద్దీన్, షబ్బీర్ అలీ మధ్య పోటీ నడుస్తోంది వీరితో పాటు టీపీసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్, మాజీ ఎంపీ మధు యాష్కి గౌడ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్.. గ్రేటర్ హైదరాబాద్ నుంచి కేబినెట్ రేసులో ఉన్నారు. ఇక జగిత్యాలలో ఓడిన జీవన్ రెడ్డి, సంగారెడ్డిలో ఓడిన జగ్గారెడ్డి కూడా మంత్రి పదవులు ఆశిస్తున్నారు. వీరితో పాటు ఆదిలాబాద్ జిల్లాకు చెందిన వినోద్, వివేక్, ప్రేమ్ సాగర్ రావు.. నిజామాబాద్ జిల్లా నుంచి సుదర్శన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా నుంచి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పోటీ పడుతున్నారు. కాగా, రంగారెడ్డి, హైదరాబాద్‌కు చెందిన ఇతర పార్టీ ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకుని ఒకరికి మంత్రి పదవి ఇస్తారని ప్రచారం జరుగుతోంది. కేబినెట్‌లో ఆరు బెర్తులకు సమానంగా మండలిలోనూ ఆరు ఖాళీలున్నాయి. ఈ ఎమ్మెల్సీ సీట్ల కోసం ఇతరుల కోసం సీటు త్యాగం చేసిన నేతలు పోటీ పడుతున్నారు. ఎమ్మెల్సీగా అవకాశం పొంది తర్వాత మంత్రులు కావాలని ఆశిస్తున్నారు. వీరిలో తుంగతుర్తి సీటును త్యాగం చేసిన అద్దంకి దయాకర్, రేవంత్‌తో పాటు కాంగ్రెస్‌లో చేరిన వేం నరేందర్ రెడ్డి, మెగారెడ్డి కోసం వనపర్తి సీటు వదులుకున్న చిన్నారెడ్డి కూడా ఎమ్మెల్సీగా ఎన్నికై మంత్రి పదవులు పొందాలని భావిస్తున్నారు. ఈ ముగ్గురు రేవంత్ రెడ్డికి నమ్మకస్తులే. ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఎమ్మెల్సీ స్థానాల్లో రెండు గవర్నర్ కోటాలో ఉన్నాయి. వీటిని తక్షణమే భర్తీ చేసుకునే అవకాశం ఉంది. ఇక రెండు ఖాళీలు ఎమ్మెల్యే కోటాలో ఉండగా.. గ్రాడ్యుయేట్ కోటాలో ఒకటి, స్థానిక సంస్థల కోటాలో మరొక స్థానం ఖాళీగా ఉన్నాయి.

## చల్లా రంగయ్యకు నివాళులర్పించిన సర్పంచ్ మమత..



తల్లాడ, డిసెంబర్ 13 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మాజీ ఎంపీపీ చల్లా రంగయ్య అనారోగ్యంతో మృతి చెందిన విషయం విధితమే. ఈ విషయం తెలుసుకున్న అన్నారుగూడెం గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమత బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రంగయ్య మృతి బాధాకరమని, ఎంపీపీగా మండలాన్ని అభివృద్ధి చేశారని ఆయన సేవలను కొనియాడారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యల్లంకి వెంకటయ్య, మారెళ్ళ మల్లికార్జునరావు, తాళ్ల జోసెఫ్, గుమ్మా వలరాజు తదితరులు ఉన్నారు.

## ఎంపీటీసీ సమస్యలను పరిష్కరించండి

### సీఎం రేవంత్ కు తెలంగాణ రాష్ట్ర ఎంపీటీసీ సంఘం విజ్ఞప్తి



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో ఎంపీటీసీలు ఎదుర్కొంటున్న సమస్యల పై దృష్టి సారించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ఎంపీటీసీల సంఘం విజ్ఞప్తి చేసింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం అధ్యక్షుడు కుమార్ గౌడ్ మాట్లాడారు. గతంలో తమ సమస్యలు తెలిసిన సీఎం రేవంత్ సానుకూలంగా స్పందిస్తారని ఆశాభావం తమకు ఉందని అన్నారు. ముఖ్యంగా సంవత్సరానికి ప్రతి ఎంపిటిసి కి 20 లక్షల చొప్పున బడ్జెట్ కేటాయించాలని, గ్రామపంచాయతీలో గౌరవప్రదమైన సీటు ఒక గదిని కేటాయించాలని, ప్రభుత్వ పాఠశాలలో జెండా ఎగరవేశ గౌరవాన్ని ఇవ్వాలని, ఏడురకాల స్టాండింగ్ కమిటీలను పునరుద్ధరించాలని, 15వేల గౌరవ వేతనం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. త్వరలోనే తమ సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్, మంత్రి సీతక్కలకు వివరించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కుమార్ గౌడ్ తో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్, మన్నె రాజన్న, లక్ష్మి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## పత్తి రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదు: కాంగ్రెస్ పార్టీ



మధిర రూరల్ డిసెంబర్ 13 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో దెందుకూరు గ్రామం దెందుకూరు కనకదుర్గ జిన్నింగ్ మిల్లో పత్తి కొనుగోలులో అవకతవకలు జరిగితే ఊరుకునేది లేదు. గత ప్రభుత్వం లాగా రైతును మోసం చేస్తే రైతుల పక్షాన మానేత భట్టి విక్రమార్క ఉన్నారుసిసిఐ కొనుగోలు కేంద్రం వద్ద బయ్యర్ ను ప్రశ్నించిన కాంగ్రెస్ నాయకులు. కనకదుర్గ జిన్నింగ్ మిల్లులో సి సి ఐకొనుగోళ్లలో రైతులకు జరుగుతున్న మోసం పై బయ్యరు ను ప్రశ్నిస్తున్న కాంగ్రెస్ నాయకులు. రైతులు తీసుకొచ్చిన పత్తి మొత్తాన్ని ప్రభుత్వం ప్రకటించిన ధరతో కొనుగోలు చేయాలని గత ప్రభుత్వంలో జరిగిన మోసాలు పునరావతమైతే సహించేది లేదని మా నేత భట్టి విక్రమార్క రైతుల పక్షాన ఉన్నారని ఆ విషయం బయ్యర్ గుర్తుంచుకొని రైతులకు న్యాయం చేయాలని కాంగ్రెస్ నాయకులు సూచించారు. భయ్యా నువ్వు ప్రశ్నించిన వారిలో దెందుకురు సర్పంచ్ కోట విజయశాంతి,సొసైటీ చైర్మన్ వెంకటకృష్ణ,నాయకులు దారా బాలరాజు, నిడమానూరు వంశీ,అద్దంకి రవి,బాజీ, బొడిపుడి గోపి, తదితరులు పాల్గొన్నారు

## రాచకొండ నూతన సీపీ సుధీర్ బాబుకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



మేడిపల్లి, డిసెంబర్ 13 (ప్రజాపాలన ప్రతినిధి) రాచకొండ నూతన సీపీగా నియమితులైన సుధీర్ బాబును ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలకు భద్రత, భరోసా కల్పించేందుకు పోలీసుల సేవలు మరువలేనివని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కొనియాడారు.

# మల్ రెడ్డి రంగారెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలి: మాదగోని జంగయ్య గౌడ్



ఇబ్రహింపట్నం డిసెంబర్ 13 ప్రజాపాలన ప్రతినిధి :మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ ఇబ్రహింపట్నం నియోజకవర్గం అభివృద్ధి చెందటంలో పూర్తిగా వెనక పడి పోయింది అన్నారు అది పాలకుల నిర్లక్ష్యమ ప్రభుత్వాల నిర్లక్ష్యమ కానీ పూర్తి స్థాయిలో అభివృద్ధి మాత్రం జరగలేదు ఇబ్రహింపట్నం నియోజకవర్గంలో గిరిజన తండాలు అధికం కొండ ప్రాంతాలు ఎక్కువ ఇక్కడి ప్రాంతం ప్రజలు అధిక శాతం వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు హైదరాబాద్ నగరానికి కుత వేటు దూరంలో ఉన్న అబి వృద్ధికి మాత్రం ఆమడ దూరంలో ఉంది అన్నారు ఇబ్రహింపట్నం నియోజకవర్గం పూర్తి స్థాయిలో అభివృద్ధి కాక పోవటం సిగ్గు చేటు అన్నారు నియోజకవర్గంలోని మంచాల మండలం జపాల గ్రామంలో ఉస్మానియా యూనివర్సిటీ కి సంబందించిన ప్రపంచంలోనే రెండవది నక్షత్రశాల అభివృద్ధి కాలేదు ఆరుట్ల గ్రామంలో ఉన్న దక్షణ కాశీగా పేరు ఉన్న బుగ్గ రామలిగేశ్వరస్వామి ఆలయం అబివృద్ధి కాలేదు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే కంపెనీలు ఏర్పాటు చేయలేదు యాచారం మండలంలో విషం చిమ్మే పార్మకంపెనీలు తప్ప తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి అబివృద్ధి చేయలేదు అసైన్ మెంట్ ప్రభుత్వ భూముల్లో పోడు భూముల్లో సాగు చేసుకోని పంటలు పండించు కోని జీవనం సాగిస్తున్న పేద రైతులకు ధరణి పోర్టల్ వచ్చిన తరువాత ఈ పాస్ బుక్ లుకుడ వంపిణీ చేయలేదు రైతుల భూమి వివ.రాలు మొత్తం అన్ లైన్ లో లేకుండా తొలగించారు ఎ ఒక్క గిరిజన తండాలకు కానీ గ్రామాలకు కానీ కొత్తగా ఒక్క బిటి రోడ్లు వేయలేదు అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం స్వర్గీయ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి పాలనలో జరిగిన అభివృద్దే కనిపిస్తుంది ఎ గిరిజన తండాలకు వెళ్లిన ఎ గ్రామానికి వెళ్లిన అన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయితే బంగారు తెలంగాణ రాష్ట్రం గా చేస్తాను అని గొప్పలు చెప్పిన మాజీ ముఖ్యమంత్రి కేసిర్ అప్పుల తెలంగాణ రాష్ట్రం గా మార్చి గద్దె దిగాడు అన్నారు ఇబ్రహింపట్నం నియోజకవర్గం మూడు సార్లు ఎమ్మెల్యే గా గెలుపొందిన మాజీ ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి నియోజకవర్గని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయటంలో పూర్తిగా విఫలం అయ్యాడు ఇబ్రహింపట్నం నియోజకవర్గం పూర్తి స్థాయిలో అభివృద్ధి జరగాలి అంటే రైతులకు నిజమైన న్యాయం జరగాలంటే ప్రజల సమస్యలు పరిష్కారం కావాలంటే అది మన డైనమిక్ నాయకుడు అభివృద్ధి చేయటంలో అనుభవస్తుడు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కేసాధ్యంఅందుకే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి మల్ రెడ్డి రంగారెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలి సీనియర్ నాయకుడు ఇసి శేఖర్ గౌడ్ కు రాష్ట్ర స్థాయిలో నామినేట్ పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పెద్దలను మీడియా ద్వారా కోరుకుంటున్నాం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి మంత్రి పదవి ఇస్తే రాబోయే లోకల్ ఎన్నికలో పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి మంచి పట్టు వస్తుంది అన్నారు

# మధిర మున్సిపాలిటీ అభివృద్ధిపై అఖిలపక్ష సమావేశం



మధిర డిసెంబర్ 13 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో డిప్యూటీ ముఖ్యమంత్రి కార్యాలయంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో పార్టీలకు అతీతంగా మధిర మున్సిపాలిటీ అభివృద్ధి అఖిలపక్షంలో పలు అంశాలపై చర్చించినట్లు ఈ సందర్భంగా సిపిఎం సిపిఐ టిడిపి కాంగ్రెస్ టిఆర్ఎస్ వైఎస్ఆర్ బిజెపి పలు పార్టీ సంఘాల నాయకులు పాల్గొని ఎమ్మెల్యేగా గెలుపొంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డిప్యూటీ సీఎం మరియు ఆర్థిక శాఖ మంత్రిగా నియమించబడినటువంటి శ్రీ మల్లు భట్టి విక్రమార్క అభినందనలు శుభాకాంక్షల తెలిపిన అఖిలపక్ష రాజకీయ పార్టీలు ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ మధిర అభివృద్ధి కొరకై ఒక విజన్ తయారు చేసుకోవటంలో భాగంగా కులమతాలకతీతంగా రాజకీయాల కతీతంగా అన్ని వర్గాల ప్రజల యొక్క సలహాలు సూచనలు స్వీకరించటానికి చక్కటి వేదిక తయారు చేసి ప్రజల నుంచి సూచనలు సేకరణ చేయటం అనేది ఒక చక్కటి సాంప్రదాయానికి తెరతీసినందుకు ప్రత్యేకమైన అభినందనలు. మధిరను ఎడ్యుకేషన్ హబ్ గా తయారు చేయటానికి మంచి అవకాశం ఉంది. అగ్రికల్చర్ బీ ఎస్సీ, బీ ఎస్సీ నర్సింగ్, ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజ్, ప్రభుత్వ పీ జీ కాలేజ్, ఐ ఐ ఐ టి కాలేజీ లు ఏర్పాటు చేసినట్లయితే మధిర ఒక ఎడ్యుకేషనల్ హబ్ గా తయారవ్వటానికి అవకాశం ఉందిఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కొరకు మధిర మున్సిపాలిటీ పరిధిలో ఇండస్ట్రీస్ ఏర్పాటు చేసినట్లయితే యువతకు ఉపాధి అవకాశాలు పెరిగి మధిర అభివృద్ధి జరుగుతుంది. మధిర పట్టణం రైల్వే గేటు మూసివేసిన కారణంగా వన్ టౌన్, టూ టౌన్ కి అనుబంధం చాలా దూరమైనట్లుగా ఉన్నది. రైల్వే గేటు ప్రాంతంలో అండర్ పాస్ నిర్మాణం చేసినట్లయితే పూర్వ మధిర పట్టణం అందుబాటులోకి వస్తుంది. రైల్వే శాఖ వారితో మాట్లాడి మధిరలో సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ లు స్టాపింగ్ కి ప్రయత్నం చేస్తే ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉంటుంది. మధిర జూనియర్ కళాశాల ఏర్పాటు చేసి సుమారు 60 సంవత్సరాలు కూపైగా నిర్మించిన భవనాలు శిథిలావస్థలోకొచ్చి ఇబ్బందికరంగా ఉండటం వలన అడ్మిషన్లు తక్కువగా ఉంటుంది. జూనియర్ కళాశాల చెట్టు ప్రహరీ గోడ నిర్మించి నూతన భవన సముదాయాన్ని నిర్మించినట్లయితే ప్రైవేట్ కళాశాలలకు దీటుగా మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలని అభివృద్ధి పరచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మధిర డిగ్రీ కళాశాలలో సైన్స్ సెక్షన్లు ఏర్పాటు చేసి నూతన భవనంలో నిర్మాణం చేసినట్లయితే సౌకర్య వంతంగా ఉంటుంది. అంబేద్కర్ సెంటర్ నుంచి మడుపల్లి గ్రామ శివారు తాళ్లూరు వరకు డబల్ రోడ్డు నిర్మాణం చేపట్టి మధిర ఏటిపై బ్రిడ్జి నిర్మాణం జరిగినట్లయితే మడిపల్లి గ్రామం మధిరలో కలిసి ఉన్నట్లుగా ఉంటుంది. స్వాతంత్ర్య అనంతరం మధిర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఆనాటి స్వాతంత్ర సమరయోధులు శ్రీ మిరియాల నారాయణ గుప్తా మధిరలోని గ్రంథాలయం, బాలికోన్నత పాఠశాల, హరిజన హాస్టల్, రిక్రియేషన్ క్లబ్బు లాంటి సంస్థలను ఏర్పాటు చేయుటకు తన శక్తినంత దారపోసి ఆ సంస్థలను ఏర్పాటు చేసే విషయంలో చాలా కృషి చేసి ఉన్నారు. అటువంటి మహనీయులను మధిర పట్టణం మర్చిపోకుండా మధిర అంబారుపేట చెరువు ట్యాంక్ బండుకు గాని శ్రీ మిర్యాల నారాయణ గుప్తా పేరును పెట్టినట్లయితే ఆనాటి తరం నాయకులను కూడా గుర్తింపు ఇచ్చిన వారం అవుతాము. అదే కాకుండామున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు కొన్ని ప్రాథమిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. కావున పాలకులు కనీసం కింది సమస్యలను ధర్నా చౌక్ ఏర్పాటు చేయాలి అండర్ డ్రైనేజీ వ్యవస్థను నిర్మించాలి. ప్రభుత్వ స్థలంలో చిన్న చిన్న షాపులు ఏర్పాటు చేసి చిరు వ్యాపారులకు ఇవ్వాలి. ఎమ్మార్వో ఆఫీస్ మున్సిపల్, ఎన్ఎస్పి గెస్ట్ హౌస్ ముందు ఉన్న కాలే స్థలాలలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలి ప్రజలకు ఇబ్బంది లేకుండా డంపింగ్ యార్డ్ నిర్మించాలి. మడుపల్లి లెదర్ పార్క్ నిర్మించాలి కుక్కలు, పందుల బెడదను నివారించాలిమిషన్ భగీరథ పైపులు కోసం తవ్విన రోడ్లను మరమంత చేయించాలిమున్సిపాలిటీ లో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయించాలి పేదలకు ఎండ్లు ఇండ్ల స్థలాలను వెంటనే కేటాయించాలి. మున్సిపాలిటీలో మ్యాన్ పవర్ను పెంచి పరిసరాలను శుభ్రపరిచే వ్యవస్థను మెరుగు పరచాలిసాయంత్రం బస్టాండు ఆర్ వి కాంప్లెక్స్ అంబేద్కర్ సెంటర్ రాయపట్నం సెంటర్లలో పోలీసులు ఏర్పాటు చేసి విద్యార్థులకు రక్షణ కల్పించాలి ప్రభుత్వ పాఠశాలలో మరియు ఇంటర్ డిగ్రీ ప్రభుత్వ కళాశాలలో ఫ్యాకల్టీ వ్యవస్థను సౌకర్యాలను మెరుగు పరచాలి. మధిరలో నిర్మించిన పబ్లిక్ టాయిలెట్స్ ను ప్రారంభించడంతోపాటు అంబేద్కర్ సెంటర్ రాయపట్నం రోడ్డు శాంతి థియేటర్ మరికొన్ని పబ్లిక్ టాయిలెట్స్ ని కట్టించాలి ప్రజలు కోరుతున్నారు

# శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయం పడిపూజ



మధిర డిసెంబర్ 13 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శ్రీ ధర్మశాస్త్ర స్వామి అయ్యప్ప దేవాలయం లడక బజార్ లో అయ్యప్ప దేవాలయంలో 16 మండల పూజలు సందర్భంగాఈరోజు ఉదయాన్తవమాన పూజలో నిర్వహించినవారు దేవి శెట్టి రంగారావు దంపతులు మండల పూజల్లో భాగంగా అన్నదాన కార్యక్రమం దేవి శెట్టి రంగారావు కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ 16 మండల పూజల్లో భాగంగా స్వామి అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించటం స్వామి కృపకు పాత్రులు అయ్యామని తెలిపారు అదేవిధంగా స్వామి అయ్యప్ప దేవాలయంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించడం శుభదినం గా అన్నం పరబ్రహ్మ స్వరూపిణి అన్నదానం చేయటం వల్ల శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దీవెనలు అందరికీ ఉండాలని వారు తెలిపారు సాయంత్రం శివేలి అనంతరం స్వామి అయ్యప్ప భక్త బృందంతో భజన కార్యక్రమం స్వామివారి పడిపూజ హరేరాసనంతో స్వామి కృపకుపాతులవుతారు తీర్థ ప్రసాదాలు అందిస్తారు దేవి శెట్టి రంగారావు మాలాధారు రిక్షా ఏర్పాటుచేశారు మండల పూజల్లో భాగంగా ప్రతిరోజు దాతలు సహకారంతో మాలాదారులకు మహానదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని మండల పూజల్లో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ తెలిపింది అదేవిధంగా మండల పూజలో భాగంగా దాతలు సహకారంతో ఆరో తారీకు మహా అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తూ ప్రతిరోజు స్వామి వారికి కేరళ ఆనవాయితీగా కేరళ అర్చకులచే ఉత్సవాలు ప్రజల సహకారంతో భక్తులు సహకారంతో ఉత్సవాలు నిర్వహిస్తూ ఈ కార్యక్రమం భక్తులు ప్రజలచే సేవకులు వచ్చే అయ్యప్పలు భవానీలు వారిచే భక్తులచే నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో అర్చకులు నంబుద్వీ దినేష్ కుమార్ మధు ఆలయం ట్రస్ట్ చలవాది శ్రీనివాసరావు ధర్మారావు దేవి శెట్టి రంగారావు వంకాయలపాటి నాగేశ్వరావు బాబు శీలం వెంకటరామిరెడ్డి బత్తుల శ్రీనివాసరావు మై నీడ్ జగన్మోహన్రావు రామకృష్ణ వెంకట్రావు అమ్మ చిన్న వెంకటరమణ పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు దంపతులు శ్రీనివాస్ నాగభూషణం శ్రీనివాస్ సుబ్బారావు నరసింహారావు గాంధీ పలువురు భక్తులు పాల్గొన్నారు

## మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట :ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడిపల్లి, డిసెంబర్ 13 (ప్రజాపాలన ప్రతినిధి) ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలోని మల్లాపూర్ డివిజన్ అశోక్ నగర్ కాలనీలో నెలకొన్న భూగర్భ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కార దిశగా సుమారు రూ 17 లక్షల రూపాయలతో డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన నారపోగు వెంకట్



తల్లాడ, డిసెంబర్ 13 (ప్రజాపాలన న్యూస్):రాష్ట్ర రెవిన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు నారపోగు వెంకట్ బుధవారం హైదరాబాదులో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటితో పాటు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి అసెంబ్లీ హాల్ లోకి వెళ్లారు. శాసనసభ స్పీకర్ నామినేషన్ కార్యక్రమానికి అసెంబ్లీకి వారితోపాటు ఆయన కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పలువురు ఎమ్మెల్యేలను, మంత్రులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## వంట గ్యాస్ అప్డేట్ సెంటర్లను ఏర్పాటు చేయాలి

### ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు లోకేష్

### బెల్ట్ షాపులు ఎత్తివేయాలి



ఆసిఫాబాద్ జిల్లా డిసెంబర్ 13 (ప్రజాపాలన,ప్రతినిధి) : వంట గ్యాస్ యాజమాన్యం బయోమెట్రిక్ విధానాన్ని అన్ని మండల కేంద్రాలలో ఏర్పాటు చేయాలని, బెల్ట్ షాపులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు అల్లూరు లోకేస్, లైన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ కోట వెంకన్న లు బుధవారం జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అల్లూరి లోకేష్, వెంకన్న లు మాట్లాడుతూ వంట గ్యాస్ అప్డేట్ కోసం గ్యాస్ సెంటర్లలో బయోమెట్రిక్, కేవైసీ విధానాన్ని అన్ని మండల కేంద్రాలలో ఏర్పాటు చేయాలని,బెల్ట్ షాపులను ఎత్తి వేయాలని కోరారు. ఒక్కొక్క గ్రామంలోఐదు నుండి 10 వరకు ఉన్న బెల్ట్ షాపులను వెంటనే మూసి వేయాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో యువకులు అత్యధికంగా తాగుడుకు బానిసై వారి కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. ఇప్పటికే బెల్ట్ షాపులను ఎక్సైంజ్ అధికారుల ద్వారా బంద్ చేయిస్తామని ఆదేశాలు అమలు చేశారన్నారు. ఆదేశాలను అమలు చేయని వాళ్ల మీద క్రిమినల్ కేసులు పెట్టాలని కోరారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

గురువారం 14, డిసెంబరు 2023

# ఉక్రెయిన్ పోరుపై పశ్చిమ దేశాల మల్లగుల్లాలు !

యుద్ధం త్వరగా ముగియాలని మేము ఎంతగా కోరుకుంటున్నప్పటికీ సమీప కాలంలో ఉక్రెయిన్ పోరు ముగిసేట్లు లేదని, అందుకే ఒత్తిడిని మరింత పెంచాల్సి ఉంటుందని జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ షల్జ్ అధికార సోషల్ డెమొక్రటిక్ పార్టీ సమావేశంలో చెప్పాడు. మేం వూరికే వదలి పెడతామని పుతిన్ అనుకోవద్దని కూడా అన్నాడు. అమెరికా తరువాత ఉక్రెయిన్‌కు అతి పెద్ద మద్దతుదారుగా జర్మనీ ఉంది, భారీ మొత్తంలో ఆయుధాలను అందిస్తున్నది. పాలస్తీనా లోని గాజా ప్రాంతంలో ఇజ్రాయిల్ దాడులు కొనసాగుతున్నందున ఉక్రెయిన్‌కు అమెరికా అదనపు సాయం అందకపోతే ఉక్రెయిన్ గతి ఏమిటని అనేక మంది పశ్చిమ దేశాల విశ్లేషకులు ఆందోళన వెల్లడిస్తున్నారు.అదిగో పుతిన్ సేనలను తరిమి కొడుతున్నాం. ఇదిగో రష్యా ఆధీనంలోకి వెళ్లిన ప్రాంతాలను తిరిగి తెచ్చుకుంటున్నాం.' అని గడచిన 658 రోజులుగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, అమెరికా, పశ్చిమ దేశాల నేతలు చెబుతూనే ఉన్నారు. పరిస్థితిలో మార్పు లేదు. రష్యా సైనిక చర్య కొనసాగుతూనే ఉంది. తమ ఆధీనంలోకి వచ్చిన ప్రాంతాలతో సహా త్వరలో ఎన్నికలు జరపబోతున్నామని ప్రకటించింది. దీంతో పశ్చిమ దేశాలు మరోసారి ఉక్రెయిన్ మీద దృష్టి సారించాయి. పోతున్న పరువును నిలుపుకొనేందుకు కొత్త ఎత్తుగడల గురించి మల్లగుల్లాలు పడుతున్నాయి. దాన్లో భాగంగానే హడావుడిగా జెలెన్‌స్కీని సోమవారం నాడు వాషింగ్టన్ రప్పించారు. ప్రారంభంలో తగిలిన ఎదురుదెబ్బల తరువాత రష్యా మిలిటరీ కొత్త వ్యూహాలను అనుసరిస్తున్నది. గతం కంటే ఎక్కువగా సైనికులు, క్షిపణులు, మందుగుండును సమకూర్చుకుంది. ఇరాన్ నుంచి పెద్ద సంఖ్యలో యుద్ధ రంగంలో వినియోగించే డ్రోన్లను సమీకరించింది. పశ్చిమ దేశాలు మిలిటరీ, ఆర్థికసాయం ఎంత చేసినా ఫలితం లేకపోవటంతో అమెరికా యంత్రాంగంలో ఆందోళన మొదలైంది. సైనిక చర్య వచ్చే ఏడాది కూడా కొనసాగితే అది జో బైడెన్ ఎన్నికల మీద ప్రభావం చూపుతుంది. ఓడిపోతున్న ఉక్రెయిన్‌కు మనమెందుకు సాయం చేయాలని ప్రతిపక్ష రిపబ్లికన్లు ప్రశ్నిస్తున్నారు. దిక్కుతోచని జో బైడెన్ గత వారంలో పార్లమెంటులో మాట్లాడుతూ పుతిన్‌ను గెలవనివ్వకూడదు. అది మన జాతీయ, మన స్నేహితుల అంతర్జాతీయ ప్రయోజనాలతో ముడిపడి ఉంది. ఉక్రెయిన్‌కు మన సాయంలో అంతరాయం ఏర్పడితే పుతిన్ స్థానం బలపడుతుందని వాపోయాడు. వచ్చే ఏడాది జర్మనీలో జరిపే యుద్ధ విన్యాసాల తరువాత కొత్త ఎత్తుగడలకు ఒక రూపం వస్తుందని భావిస్తున్నారు. కొత్త వ్యూహంతో ముందుకు పోనట్లయితే ఓడే అవకాశం ఉందని అమెరికా నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే 111 బిలియన్ డాలర్ల సాయం చేశామని, అదంతా బూడిదలో పోసిన పన్నీరైనందున ఇంక సాయం అనవసరమని రిపబ్లికన్లు పెదవి విరుస్తున్నారు. ఇచ్చినదానితో సర్దుకొని పోరుసాగించాలి తప్ప ఎక్కువగా ఆశించవద్దని కూడా పరోక్షంగా సందేశాలిస్తున్నారు. ఎంత ఇస్తామనేది పక్కన పెడితే రానున్న సంవత్సరంలో గత రెండు సంవత్సరాలలో చేసిన మాదిరి సాయం చేసే అవకాశం లేదని స్పష్టం చేస్తున్నారు. రానున్న రోజుల్లో గట్టి ప్రతిఘటన ఇస్తే వచ్చే ఏడాది చివరికి లేదా 2025లో రష్యాతో సంప్రదింపులకు అర్థం ఉంటుందని, భారం మొత్తం ఉక్రెయిన్ మీద పెట్టే విధంగా అమెరికన్లు మాట్లాడుతున్నారు. ఎత్తుగడలను మార్చకపోతే మొదటి ప్రపంచ యుద్ధంలో 1916లో పెద్ద సంఖ్యలో సైనికులను పోగొట్టుకున్నా సాధించిందేమీ లేనట్లుగా ఉక్రెయిన్ పరిస్థితి ఉంటుందని హెచ్చరించినట్లు న్యూయార్క్ టైమ్స్ పత్రిక రాసింది. ఎదురుదాడుల పేరుతో ఉక్రెయిన్ ప్రారంభించిన చర్యల్లో పెద్ద సంఖ్యలో మరణించిన, గాయపడిన సైనికులు ఉన్నట్లుగా కూడా పేర్కొన్నది. వియత్నాం, ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్‌లో అమెరికా వైఫల్యం మాదిరి 2023లో ఉక్రెయిన్ పరిస్థితి ఉందని విమర్శకులు పేర్కొన్నారు. చివరి యత్నంగా అమెరికా స్వయంగా తన సీనియర్ కమాండర్లు ఆంటోనియో అగుటో జూనియర్ వంటి వారు ఎక్కువ సమయం కీవ్‌లో, జర్మనీలో ఉండి సమన్వయం చేసేందుకు పంపాలని నిర్ణయించింది. ఉక్రెయిన్ ఎదురు దాడుల్లో సాధించిందేమీ లేకపోగా అమెరికా అంచనా వేసినదాని కంటే రష్యా సేనలు బలంగా ఉన్నట్లు తేలింది. అంతేకాదు రష్యా ఎంతగా తన సేనలను బలపరుచుకుంటున్నదన్న అంచనాలో కూడా అమెరికా విఫలమైంది. ప్రస్తుతం ఇరవై శాతం ఉక్రెయిన్ ప్రాంతం రష్యా ఆధీనంలో ఉంది. కోల్పోయిన ప్రాంతాలన్నింటినీ తిరిగి స్వాధీనం చేసుకోవాలని చూడవద్దని అమెరికా అంటోంది. యుద్ధం ముగియాలంటే ఉక్రెయిన్ కొంత భాగాన్ని రష్యాకు కోల్పోవాల్సి ఉంటుందని జెలెన్‌స్కీ రాక సందర్భంగా అమెరికా రిపబ్లికన్ సెనెటర్ జెడి వాన్స్ చెప్పాడు. యుద్ధం త్వరగా ముగియాలని మేము ఎంతగా కోరుకుంటున్నప్పటికీ సమీప కాలంలో ఉక్రెయిన్ పోరు ముగిసేట్లు లేదని, అందుకే ఒత్తిడిని మరింత పెంచాల్సి ఉంటుందని జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ షల్జ్ అధికార సోషల్ డెమొక్రటిక్ పార్టీ సమావేశంలో చెప్పాడు. మేం వూరికే వదలి పెడతామని పుతిన్ అనుకోవద్దని కూడా అన్నాడు. అమెరికా తరువాత ఉక్రెయిన్‌కు అతి పెద్ద మద్దతుదారుగా జర్మనీ ఉంది, భారీ మొత్తంలో ఆయుధాలను అందిస్తున్నది. పాలస్తీనా లోని గాజా ప్రాంతంలో ఇజ్రాయిల్ దాడులు కొనసాగుతున్నందున ఉక్రెయిన్‌కు అమెరికా అదనపు సాయం అందకపోతే ఉక్రెయిన్ గతి ఏమిటని అనేక మంది పశ్చిమ దేశాల విశ్లేషకులు ఆందోళన వెల్లడిస్తున్నారు. మార్చి నాటికి పది లక్షల ఫిరంగి గుండ్లను అందించాలన్న లక్ష్యం నెరవేరేట్లు కనిపించటం లేదని, మరోవైపు ఉత్తర కొరియా నుంచి అంతకంటే ఎక్కువగా రష్యా పొందవచ్చని చెబుతున్నారు. తమ కంటే పది నుంచి 30 రెట్ల వరకు ఫిరంగి గుండ్లు రష్యన్ల వద్ద ఉన్నాయని ఒక ఉక్రెయిన్ సైనికుడు చెప్పినట్లు జర్మన్ పత్రిక డెర్ స్పీగల్ రాసింది.ఆంక్షలతో పశ్చిమ దేశాలు తమ బ్యాంకుల్లో ఉన్న రష్యా సొమ్ము 300 బిలియన్ యూరోలను స్తంభింప చేసినా, అనేక ఆంక్షలను విధించి అమలు జరుపుతున్నా ఇప్పటి వరకు పుతిన్ తట్టుకొని నిలిచాడు. పశ్చిమ దేశాలు వేసిన అంచనాలన్నీ తప్పాయి. చైనాతో సంబంధాలను పెంచుకొని పశ్చిమ దేశాల ఆంక్షలను నిర్వీర్యం చేశాడు.

సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు
editor. prajapalana@gmail.com
మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన
దినపత్రికలో ప్రచురించబడును

# ఏపీపై తెలంగాణ ఎన్నికల ప్రభావం

తెలంగాణలో ప్రభుత్వ మార్పు సంకేతం ఏపీలో 2024లో జరిగి అసెంబ్లీ ఎన్నికలకు ఒక సూచన అని టీడీపీ శ్రేణులు భావిస్తున్నాయి. ప్రభుత్వ పథకాలతో ఆంధ్ర ప్రజలు తమను ఆదరిస్తారనే దీమాతో అధికార వైఎస్ఆర్‌సీపీ ఉంది. ఆంధ్రాలో కూడా కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని కాంగ్రెస్ శ్రేణులు ఆశాజనకంగా ఉన్నారు. క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ ఆశిస్తున్నట్టు పూర్వ వైభవం వచ్చే అవకాశమే లేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలం, బలగం అంతా ఏనాడో వైఎస్సార్సీపీలో కలిసిపోయింది. వేర్లు తెగిన చెట్టు చిగురించే అవకాశమే లేదు! 2024 లో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ, కమ్యూనిస్టు పార్టీలు నోటాతో పోటీపడటం ఖాయం. ఇందులో ఎటువంటి సందేహం లేదు. 2024లో జరిగే ఏపీ ఎన్నికల్లో అధికార వైఎస్సార్సీపీ, టీడీపీ–జనసేన కూటమి మధ్య హోరాహోరీ పోటీ జరగనున్నది. 2019లో వైఎస్సార్సీపీకి, టీడీపీకి మధ్య ఓట్ల వ్యత్యాసం సుమారు 10 శాతం ఉంది. ఇంత వ్యత్యాసాన్ని దాటడం ప్రతిపక్షాలకు అసాధ్యమని ఇన్నాళ్లు విశ్లేషకులు, వైఎస్ఆర్‌సీపీ నేతలు భావించారు. తెలంగాణ విషయంలోనూ ఇలాగే అంచనా వేశారు. తెలంగాణలో 2018 ఎన్నికలతో పోలిస్తే కాంగ్రెస్ 18.5 శాతం ఓట్ల వ్యత్యాసాన్ని పూడ్చుకోవడమే కాకుండా, మరో రెండు శాతం అధిక ఓట్లు సాధించి ఏకంగా అధికారాన్నే కైవసం చేసుకోవడం ఇక్కడ గమనించాల్సిన ముఖ్యాంశం. ఈ కోణంలో చూస్తే ఆంధ్రప్రదేశ్‌లో 10 శాతం ఓట్ల వ్యత్యాసం రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్సీపీని కాపాడకపోవచ్చు. అంతేకాక ఈసారి టీడీపీ–జనసేనతో పొత్తుపెట్టుకోవడంతో ఆ పార్టీకి ఉన్న 5.53 శాతం ఓట్లు తెలుగుదేశానికి లభించే అవకాశాలున్నాయి. 2014 లో టీడీపీ–జనసేన– బీజేపీ కూటమిగా ఏర్పడి వైఎస్ఆర్‌సీపీపై సాధించిన విజయాన్ని ఇక్కడ గమనంలోకి తీసుకోవాలి.ఆంధ్రప్రదేశ్‌లో 'సింహం సింగిల్‌గా వస్తుంది', 'వై నాట్ 175' అంటూ వైఎస్సార్సీపీ నాయకులు మితిమీరిన విశ్వాసాన్ని ప్రదర్శిస్తున్నారు. ఇలాంటి పోకడలనే ప్రదర్శించిన బీఆర్ఎస్‌కి తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పారు. 2019 ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ విజయం కోసం క్షేత్రస్థాయిలో అనేక ప్రజాసంఘాలు, మేధావులు మద్దతునిచ్చారు. దాని ఫలితమే వైఎస్ఆర్‌సీపీ 151 సీట్లు సాధించడం. ఈ విషయాన్ని గ్రహించకుండా అహంకారంతో అందరినీ దూరం చేసుకుంటే తెలంగాణలో బీఆర్ఎస్ నష్టపోయినట్టే ఏపీలో వైఎస్ఆర్‌సీపీ కూడా నష్టపోవాల్సి వస్తుంది. టీడీపీ–జనసేన అందరినీ కలుపుకుపోతేనే అధికారానికి చేరువవుతుంది. చిన్నా చితక పార్టీలంటూ లెక్కలేసుకోకుండా, ప్రతి చినుకును ప్రవాహంలో కలుపుకుపోతేనే ప్రయోజనం ఉంటుంది. జనసేన పొత్తుతోనే సరిపెట్టుకోకుండా టీడీపీ పెద్దన్న పాత్ర పోషిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో వివిధ ప్రజాసంఘాలను, సమూహాలను, సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్, బీఎస్పీ, లోక్‌సత్తా, దళిత సంఘాల్ని, రైతు సంఘాల్ని, మేధావులను కలుపుకుని ముందుకు నడిచినప్పుడే విజయం సాధిస్తుంది. రాజకీయాల్లో ఎవరితో కలుస్తున్నామనేది కూడా చాలా కీలకం. తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అనే సందేశం బలంగా వెళ్లడం వల్ల ఆ రెండు పార్టీలూ నష్టపోయాయి. బీజేపీతో దోస్తీ ధృతరాష్ట్రుడి కౌగిలి అన్న విషయాన్ని వైఎస్ఆర్‌సీపీ, టీడీపీ, జనసేన ఎంత త్వరగా గ్రహిస్తే అంత మంచిది. విభజన హామీలు నెరవేర్చని బీజేపీపై ఏపీ ప్రజలు




తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. మణిపూర్ సంఘటన తరువాత క్రైస్తవ సమాజం బీజేపీపై తీవ్ర అసంతృప్తితో ఉంది. ముస్లిం కూడా ఈసారి ఎట్టిపరిస్థితుల్లో బీజేపీతో జతకట్టిన పార్టీకి బుద్ధిచెప్పాలని కంకణం కట్టుకున్నారు. ఈ సూక్ష్మాన్ని గ్రహించకుండా మైనార్టీల ఆకాంక్షలకు వ్యతిరేకంగా నోటాతో పోటీపడుతూ, ఏపీలో అంటరాని పార్టీగా ఉన్న బీజేపీతో ఏ పార్టీ జతకడితే ఆ పార్టీ రాజకీయంగా తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. తెలంగాణలో బీఆర్ఎస్ వైఫల్యానికి, ఓటమికి ప్రధానకారణం సిట్టింగ్ ఎమ్మెల్యేలపై ఉన్న తీవ్ర వ్యతిరేకతే. సిట్టింగులపై తీవ్ర వ్యతిరేకత ఉందని ఎన్నికల ముందు పలు సర్వేలు చెప్పినప్పటికీ బీఆర్ఎన్ ఒంటెత్తుపోకడలతో సిట్టుంగులకే సీట్లు ఇచ్చి చేతులు కాల్చుకుంది. ఏపీలోనూ దాదాపు 40 శాతం మంది వైఎస్సార్సీపీ సిట్టింగ్ ఎమ్మెల్యేలపై తీవ్ర వ్యతిరేకత ఉందని క్షేత్రస్థాయిలోని పరిస్థితులు తెలియజేస్తున్నాయి. వీరికి తోడు రాష్ట్రంలోని వైఎస్సార్సీపీ స్థానిక సంస్థల ప్రతినిధులపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉంది. వీరి పనితీరు, వ్యవహారశైలీ, అవినీతితో ప్రజల్లో ఏర్పడిన వ్యతిరేకత రాష్ట్రంలో వైఎస్సార్సీపీకి పెను సవాల్ కాబోతోంది. రాబోవు ఎన్నికల్లో వీరే పార్టీకి గుదిబండగా మారం బోతున్నారు.తెలంగాణలో బీఆర్ఎస్‌కి బలమైన పోల్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ ఉందని, దానిని తట్టుకోవడం కాంగ్రెస్, బీజేపీ వల్ల కాదనే ప్రచారం ఎన్నికల ముందు పెద్ద ఎత్తున జరిగింది. కానీ ప్రజా వ్యతికేత ముందు పోల్ మేనేజ్‌మెంట్ పనిచేయలేదు. బీఆర్ఎస్ నాయకుల ఒంటెత్తుపోకడలతో నాయకత్వానికి, కార్యకర్తలకు మధ్య బంధం తెగిపోయింది. "నా కుమారుడికి జగన్ అంటే ప్రాణం. ఆయనకు కూడా ఉండాలిగా మన మీద ఉండాలని కోరుకుంటున్నా" అని రెండు రోజుల క్రితం వైఎస్ఆర్‌సీపీ అధినేతకు అత్యంత సన్నిహితులు బాలినేని శ్రీనివాసరెడ్డి చేసిన ప్రకటన గమనిస్తే పార్టీ అధినేతకు, నాయకులకు, కార్యకర్తలకు బంధం తెగిపోయినట్లు స్పష్టమౌతోంది. ఏపీలో వాలంటీర్లతో పోల్ మేనేజ్‌మెంట్ పటిష్టంగా జరుగుతుందని వైఎస్ఆర్‌సీపీ భావిస్తోంది. ఇప్పటికే ప్రభుత్వ వ్యతిరేకత ఉందని, దీనికి తోడు వాలంటీర్ల వ్యవస్థతో తమకు ప్రాధాన్యత కూడా తగ్గిందని వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలే సొంత పార్టీ మీద కోపం ప్రదర్శించడం క్షేత్రస్థాయిలో స్పష్టంగా కనబడుతోంది. ఈ పరిణామాలపై దిద్దుబాటు చర్యలు తీసుకోకపోతే వైఎస్ఆర్‌సీపీ తీవ్రంగా నష్టపోవడం ఖాయం.సీఎం జగన్ తన మేనిఫెస్టోలోని 95 శాతం హామీలు అమలు చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ఏదో ఒక విధంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయి. ఈ సంక్షేమ పథకాలే తనను గెలిపిస్తాయని జగన్ ప్రభుత్వం భావిస్తోంది. ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లో జగన్ కంటే ఎక్కువ సంక్షేమ పథకాలు అందించిన కాంగ్రెస్ అక్కడ ఓడిపోయిందనేది ఇక్కడ గమనార్హం. వినూత్న పథకాలతో దేశం దృష్టిని తనవైపు తిప్పుకున్న కేసీఆర్ కూడా తెలంగాణలో గట్టెక్కలేకపోయారు. జగన్ బటన్ నొక్కుతారు, అందరికీ డబ్బులేస్తారు. క్షేత్రస్థాయిల పరిస్థితులను గమనించినప్పుడు కుడిచేత్తో ఇచ్చి ఎడమ చేత్తో లాక్కుంటున్నారనే అభిప్రాయం ఏపీ ప్రజల్లో ఉంది. వివిధ ట్యాక్స్‌లు, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల ముందు ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు దిగదుడుపే.రాష్ట్రంలో అవినీతి, కక్ష్య సాధింపు ధోరణి పెరిగిందని, అభివృద్ధి కుంటుపండిందనే అసంతృప్తి ఏపీ ప్రజల్లో నెలకొంది. మనిషి ముందు ఊపిరి పీల్చుకోవడానికి స్వేచ్ఛావాయువులు కోరుకుంటాడు. తర్వాతే తిండి గురించి ఆలోచిస్తాడు. పథకాలిస్తున్నాము కదా అని గొంతునొక్కితే ప్రజలు ఎదురు తిరుగుతారు. వారికి ఎన్నికలే వజ్రాయుధం. తెలంగాణలో కేసీఆర్ చేసినట్టే ఏపీలో జగన్ కక్షపూరిత రాజకీయాలతో గొంతు నొక్కుతున్నారనే భావన బలంగా ఉంది. ఇది వైఎస్సార్సీపీకి మాయని మచ్చగా మారిందనడంలో ఎలాంటి సందేహం లేదు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్ రెడ్డి లాంటి పాలన అందిస్తారనే నమ్మకంతో ప్రజలు జగన్ కోరినట్టు ఒక్క చాన్స్ ఇచ్చారు. కానీ, ఈ అవకాశాన్ని ఆయన సద్వినియోగం చేసుకోలేకపోయారనే అభిప్రాయం ప్రజల్లో నెలకొంది. జనరంజక పాలన అందించడంలో, సంక్షేమాన్ని, అభివృద్ధిని సమపాళ్లలో అందించడంలో ఆయన విఫలమయ్యారు. దీనిని కప్పి పుచ్చడానికి జగన్ 'క్లాస్ వార్' నినాదాన్ని ఎత్తుకున్నారు. ఆయన ఎన్ని చెప్పినా ఆంధ్రాలో ఎప్పటిలాగే క్యాస్ట్ వారే జరుగుతుందని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే తెలుస్తోంది. తెలంగాణ ఎన్నికల్లో ముదిరాజ్‌లు, రెడ్లు బీఆర్ఎస్‌ని వర్గ శత్రువుగా చూసినట్టే ఆంధ్రాలో కాపులు, కమ్మవారు, వైశ్యులు, రాజులు, బీసీల్లోని కొన్ని సామాజికవర్గాల వారు వైఎస్సార్సీపీని వర్గ శత్రువుగా చూస్తున్నారు. వైఎస్ఆర్‌సీపీకి ప్రధాన మద్దతుదారులైన సామాజికవర్గం తెలంగాణ ఎన్నికల ఫలితాలు వచ్చిన తరువాత "మా వాడు తెలంగాణలో ముఖ్యమంత్రి అయ్యాడు, ఏపీలో ఎవరు ముఖ్యమంత్రి అయితే మాకేమిటి?" అని బహిరంగంగానే మాట్లాడుకోవడాన్ని బట్టి ఆ సామాజికవర్గం వైఎస్ఆర్‌సీపీ పట్ల అసంతృప్తితో ఉన్నట్లు స్పష్టమతోంది. 2024 ఎన్నికల్లో 2019 ఎన్నికల్లో మద్దతిచ్చిన సామాజికవర్గాలు రాబోయే ఎన్నికల్లో ఎంతవరకు అండగా నిలబడుతాయో అనే దానిపై వైఎస్ఆర్‌సీపీ రాజకీయ భవిష్యత్తు ఆధారపడి వుంటుంది. క్షేత్రస్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేసినప్పుడు 2019 ఎన్నికల్లో వైఎన్ఆర్‌సీపీకి మద్దతిచ్చిన సామాజికవర్గాల్లో మార్పు వచ్చినట్లు స్పష్టం కనబడుతోంది.ప్రభుత్వ వ్యతిరేతకు సంబంధించి ప్రజలు అవకాశం వచ్చినప్పుడల్లా ఓటు అనే వజ్రాయుధం ద్వారా సంకేతాలు పంపిస్తుంటారు. కానీ, తమ తప్పులను ఒప్పుకోవడానికి పాలకులకు అహం అడ్డొస్తుంటుంది. ఆ అహమే ఆ పార్టీల పతనానికి దారి తీస్తుంది. కేసీఆర్ అనుసరించిన నియంతృత్వ విధానాల వల్ల 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిచిన కొన్ని నెలల వ్యవధిలోనే ప్రజా వ్యతిరేకత మొదలయ్యింది. అప్పటి నుంచే ప్రజలు ప్రత్యామ్నాయాన్ని వెతకడం మొదలుపెట్టారు. ఆ తర్వాత జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో, వివిధ ఉప ఎన్నికల్లో ఆ పార్టీ గ్రాఫ్ నెమ్మదిగా పడిపోతూ వచ్చింది. ఈ సంకేతాలను పట్టించుకోకపోవడం వల్ల బీఆర్ఎన్ తగిన మూల్యం చెల్లించుకుంది.ఏపీలో కూడా 151 స్థానాలు గెలిచిన వైఎస్సార్సీపీపై అధికారంలోకి వచ్చిన నెల రోజుల నుండే వ్యతిరేకత పెరగడం మొదలయ్యింది. దానికి కారణం కక్ష సాధింపుతో ప్రజావేదికను కూల్చడం.

# సమాఖ్య స్ఫూర్తికి విఘాతం




జమ్ముకాశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తిపై సుప్రీం తీర్పు కేంద్రప్రభుత్వ ఏకపక్ష, అప్రజాస్వామిక వైఖరికి సమర్ధన. సమాఖ్య వ్యవస్థకు, ప్రజాస్వామ్య నిబంధనలకు, చట్టపరమైన ప్రక్రియలకు తీరని విఘాతం. న్యాయవ్యవస్థ గౌరవాన్నిసైతం తగ్గించేదిగా ఉంది. కేంద్రం తలచుకుంటే ఏమైనా చేయొచ్చనే ఏకపక్ష దురహంకార వైఖరికి వత్తాసు పలికినట్టుగా అనిపిస్తుంది. జమ్మకాశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తి రద్దుపై ఐదుగురు సభ్యుల సుప్రీంకోర్టు ధర్మాసనం మోడీ ప్రభుత్వ చర్యను రాజ్యాంగపరంగా లేదా చట్టబద్ధంగా సమర్ధించలేకపోయింది. ప్రత్యేక హెూదా ఉపసంహరణ ప్రభుత్వ విధాన నిర్ణయమని, అందులో జోక్యం చేసుకోకూడదని కోర్టు చిత్రమైన వాదనను ముందుకు తెచ్చింది. ఆ రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా పునర్వ్యవస్థీకరించడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 కింద అనుమతించదగినదా? కాదా? అనేది తాము తేల్చ దలచుకోలేదనడం మరో విడ్డూరం. 2019 ఆగస్టు 5 నాటికి రాష్ట్రపతి పాలనలో ఉంది. ఎన్నికైన శాసన సభ లేకపోగా, గవర్నర్ సమ్మతినే రాష్ట్ర సమ్మతిగా పరిగణించారు. దీనిని సమర్ధించడం ద్వారా రాష్ట్రపతి పాలన విధించబడే, దాని సరిహద్దులు మార్చబడే, రాష్ట్రహెూదా రద్దు చేయబడే ఇతర రాష్ట్రాలపై దీని ప్రభావం తీవ్రంగా ఉంటుంది. ఒక రాష్ట్రానికి సంబంధించి ఎటువంటి తీవ్రమైన నిర్ణయమైనా, చట్టమైనా, శాసనమైనా చేసే హక్కు పార్లమెంట్‌కు ఉందన్న కోర్టు తీర్పు అనేక కొత్త సమస్యలకు దారితీస్తుంది. పైగా ఒక రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించడం దేశంలో ఇదే తొలిసారి. ఆర్టికల్ 370 తాత్కాలికమేనని, భారత యూనియన్‌లో చేరిన తర్వాత జమ్మూ కాశ్మీర్‌కు సార్వభౌమాధికారం లేకుండా పోయిందని న్యాయస్థానం కేంద్రం చేసిన అన్ని రాజ్యాంగ విరుద్ధ చర్యలను సమర్ధించింది. భారత యూనియన్‌లో జమ్ముకాశ్మీర్ విలీనం ఇపుడు రద్దు చేసిన 370వ అధికరణలో హామీ ఇచ్చిన ప్రత్యేక హెూదా నిలుపుకునే షరతుమీదే జరిగాయన్న అంశాన్ని సుప్రీం విస్మరించింది. దేశంలో అన్ని రాష్ట్రాల మాదిరిగానే జమ్ముకాశ్మీర్ కూడానని పేర్కొనడం ద్వారా 371వ అధికరణలోని వివిధ క్లాజుల కింద ఈశాన్య రాష్ట్రాలకు, మరికొన్ని రాష్ట్రాలకు ఇచ్చిన ప్రత్యేక హక్కులు కూడా కోల్పోయేలా తాజా తీర్పు ఉంది. దీని ప్రకారం జమ్ముకాశ్మీర్‌లోని కొంత భాగానికే రాష్ట్రహెూదా పునరుద్ధరిస్తారు. లడక్ కేంద్రపాలిత ప్రాంతంగానే కొనసాగుతుంది.

# అత్యంత పకడ్బందీగా అయోధ్య



లక్నో, డిసెంబర్ 13, :హిందువులంతా ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న అయోధ్య రామమందిర నిర్మాణం దాదాపు పూర్తయింది. వచ్చే నెలలో సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ కూడా జరగనుంది. రామమందిరానికి సంబంధించిన ఓ ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. మరో వెయ్యేళ్ల వరకూ మందిరానికి మరమ్మతులు అవసరం లేనంత పటిష్టంగా నిర్మాణం జరుపుతున్నారు. భూకంపాలను సైతం తట్టుకునే విధంగా ఈ ఆలయాన్ని నిర్మిస్తున్నారు. 6.5 తీవ్రతలో భూకంపం సంభవించినా అయోధ్య మందిరానికి ఎలాంటి నష్టం వాటిల్లదు. యాభై అడుగుల లోతు నుంచి మందిర స్తంభాలను తవ్వి నిర్మాణం చేపట్టారు. భారీ రాళ్లు, సిమెంట్ తదితరాలను చేర్చి వెడల్పయిన స్తంభాలతో ఈ కట్టడాన్ని రూపొందించారు. పునాదిలో ఎక్కడా స్టీల్ కానీ ఇనుము కానీ వాడకపోవడం విశేషం. రామమందిర నిర్మాణాన్ని 2.7 ఎకరాల్లో చేపడుతున్నారు. 57,400 చదరపు అడుగుల విస్తీర్ణంలో... 360 అడుగుల పొడుగు, 235 అడుగుల వెడల్పు, 161 అడుగుల ఎత్తుతో నిర్మాణం రూపుదిద్దుకొంటోంది. మూడంతస్తులలో జరుగుతున్న ఈ మహత్తర నిర్మాణానికి 1800 కోట్ల రూపాయలు ఖర్చవుతాయని అంచనా. విరాళాల రూపంలో 2300 కోట్ల పైచిలుకు మొత్తం వసూలు కావడం గమనార్హం. వచ్చే ఏడాది జనవరి 22న సీతారాముల విగ్రహ ప్రతిష్ట జరగనుంది. ప్రధాని నరేంద్ర మోదీతో పాటు దేశంలోని చాలామంది సెలబ్రిటీలు ఈ వేడుకకు హాజరు కానున్నారు.

# భార్య బాధ తట్టుకోలేకపోతున్నా...

### మాజీ సీఎం కన్నీరు మున్నీరు

న్యూఢిల్లీ, డిసెంబర్ 13, :తన భార్య పెడుతున్న హింసను తట్టుకోలేకపోతున్నానని, తనకు విడాకులు ఇప్పించాలని ఓ మాజీ ముఖ్యమంత్రి చేసిన విన్నపాన్ని... ఢిల్లీ హైకోర్టు కొట్టి వేసింది. ఆమె వేధిస్తోందనడానికి తగిన ఆధారాల్లేవని, ఇద్దరూ కలిసి బతకాల్సిందేనని తేల్చి చెప్పింది. ఆ మాజీ ముఖ్యమంత్రి మరెవరో కాదు.. కశ్మీర్‌లో ప్రముఖ పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు ఒమర్ అబ్దుల్లా. ఆయన తండ్రి ఫరూక్ అబ్దుల్లా కూడా చాలాకాలం కశ్మీర్ ముఖ్యమంత్రిగా పనిచేసిన సంగతి తెలిసిందే. తన భార్య పాయల్ అబ్దుల్లా తనను హింసిస్తోందని ట్రయల్ కోర్టులో ఒమర్ విడాకులకు అప్లయ్ చేశారు. 1994లో వారిద్దరికీ పెళ్లయింది. ఆ జంటకు ఇద్దరు అబ్బాయిలు కూడా ఉన్నారు. తమ మధ్య దూరం పెరిగిందని, 2007 నుంచి దాంపత్య సంబంధం కూడా లేదని ఒమర్ కోర్టుకు విన్నవించారు. 2009 నుంచి వారిద్దరూ విడిగా ఉంటున్నారు. పాయల్, ఒమర్‌ను వేధిస్తోందనడానికితగిన ఆధారాల్లేవని 2016లో ట్రయల్ కోర్టు విడాకులను తిరస్కరించింది. దీంతో ఒమర్ ఢిల్లీ కోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ట్రయల్ కోర్టు తీర్పును సమర్థిస్తూ, ఒమర్ పాయల్ జంటకు విడాకులు మంజూరు చేయలేమని ఢిల్లీ హైకోర్టు కూడా తేల్చి చెప్పింది.

# కాంగ్రెస్ కు దగ్గరవుతున్న మజ్లీస్

హైదరాబాద్, డిసెంబర్ 13, :మజ్లిస్ ఎమ్మెల్యేలు ఏడుగురు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశం అయ్యారు. సెక్రటేరియట్‌కు అక్బరుద్దీన్ సారధ్యంలో వచ్చిన ఎమ్మెల్యేలు.. పలు అంశాలపై చర్చించారు. పాతబస్తీ, మూసీ అభివృద్ధి తదితర అంశాలపై చర్చించినట్లుగా చెబుతున్నారు. రేవంత్ రెడ్డితో సమావేశానికి వచ్చే ముందు ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ సీఎం కేసీఆర్‌ను పరామర్శించారు.ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ ను ప్రభుత్వం ఎంపిక చేసుకోవడంపై విమర్శలు వచ్చాయి. ఇతర సీనియర్లు ఉన్నప్పటికీ ఆయననే ఎంపిక చేసుకున్నారని బీజేపీ నేతలు విమర్శించారు. అయితే ఇతర సీనియర్లు ఉన్నారు కానీ వారు పార్టీలు మారిన రికార్డు ఉన్న వారని అందుకే.. ఒకే పార్టీ నుంచి వరుసగా గెలుస్తూ వస్తున్న అక్బరుద్దీన్ ను ఎంపిక చేశామని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. కానీ కాంగ్రెస్ పార్టీకి బొటాబొటి మెజార్టీ ఉండటం వల్ల మజ్లిస్ తో సన్నిహిత సంబంధాల కోసం ప్రయత్నిస్తున్నారని బీజేపీ ఆరోపించింది. కారణం ఏమైనప్పటికీ అక్బరుద్దీన్ రెండు, మూడు రోజుల్లోనే తన ఎమ్మెల్యేలందరితో కలిసి రేవంత్ రెడ్డితో సమావేశం కావడం రాజకీయవర్గాలను కూడా ఆశ్చర్య పరుస్తోంది. కాంగ్రెస్ పార్టీతో చాలా కాలంగా మజ్లిస్ విబేధిస్తోంది. జాతీయ రాజకీయాల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఓటమి కోసం ప్రయత్నిస్తోంది. పలు రాష్ట్రాల్లో ముస్లిం అభ్యర్థులను నిలబెట్టడం ద్వారా ముస్లిం ఓట్లను చీల్చి.. కాంగ్రెస్ ఓటమికి కారణం అవుతోంది. తెలంగాణలోనూ కాంగ్రెస్ కు వ్యతిరేకంగా మజ్లిస్ రాజకీయం చేసింది. బీఆర్ఎస్ పార్టీకి బహిరంగంగా మద్దతు తెలిపింది. మజ్లిస్ కేవలం తొమ్మిది స్థానాల్లో మాత్రమే పోటీ చేసింది. మిగతా అన్ని చోట్ల బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇచ్చింది. గ్రేటర్ పరిధిలో బీఆర్ఎస్ ఎక్కువ స్థానాలు సాధించడానికి మజ్లిస్ మద్దతు కూడా ఓ కారణం అని భావిస్తున్నారు. అయితే మజ్లిస్ ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీతో సన్నిహితంగా ఉంటుంది. అధికార పార్టీలతో గొడవలు పెట్టుకోవాలనుకోదు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో పాత విషయాలు మర్చిపోయి.. మళ్లీ కాంగ్రెస్ కు దగ్గరవుతున్న సూచనలు కనిపిస్తున్నాయంటున్నారు. కాంగ్రెస్ పార్టీకి సాధారణ మెజార్టీ కంటే.. మూడు సీట్లే ఎక్కువగా ఉన్నాయి. అందుకే? మజ్లిస్ కు చెందిన ఏడుగురు బలం కలిసి వస్తుందని అంచనా వేస్తున్నారు. నేరుగా మద్దతు ఇవ్వకపోయినా ప్రభుత్వం వైపు ఉంటారన్న సందేశం పంపితే చాలన్నట్లుగా కాంగ్రెస్ భావిస్తోంది.

## డిసిసిబి చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన కొత్త కురుమ సత్తయ్య



ఇబ్రహింపట్నం డిసెంబర్ తేదీ 13 ప్రజాపాలన ప్రతినిధి :ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ గా బాధ్యతలుస్వీకరించిన కొత్తకురుమ సత్తయ్యడీ.సీ.సీ.బీ చైర్మన్ గా నాంపల్లి కార్యాలయంలోబాధ్యతలు స్వీకరించిన శ్రీ కొత్తకుర్మ సత్తయ్య , డీసీసీబీ కార్యాలయంలో వారిని పలువురు కలిసి పుష్పగుచ్చం ఇచ్చిఅధికారులు ఇతరులు వారికి శుభాకాంక్షలుతెలియాజేసారు.ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుచ్చిమొదటి సరిగా జిల్లా చేర్మెన్ గా కొత్తకుర్మ సత్తయ్య ఎన్నిక కావడం పట్ల పలువరు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంబిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, రైతులు, వారి అభిమానులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా డీసీసీబీ చేర్మెన్ కొత్త కుర్మా సత్తయ్య మాట్లాడతూ జిల్లా రైతులకు తన వంతు సహకరిస్తానని, రైతులకు ఎల్లప్పుడూ సేవ చేయడం కోసం ముందుంటును అని,నా ఎన్నిక పట్ల సహకరించిన జిల్లా మాజీ మంత్రి లుసబితమ్మ గారికి,పట్నం మహేందర్ రెడ్డి కి, బీ ఆర్ ఎస్ పార్టీజిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి గారికి కి, బీ ఆర్ ఎస్ పార్టీజిల్లా ఎమ్మెల్యే లు కి, సీనియర్ నాయకులకి, డీసీసీబీ డైరెక్టర్లకి కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

## కేసీఆర్ త్వరగా కోలుకోవాలని కార్పొరేటర్ యుగంధర్ రెడ్డి ప్రత్యేక పూజలు



మేడిపల్లి, డిసెంబర్ 13 (ప్రజాపాలన ప్రతినిధి):తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రమాదవశాత్తు కింద పడడంతో తొంటి ఎముక ఆపరేషన్ విజయవంతంగా జరిగి ప్రస్తుతం యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నేపథ్యంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 11వ డివిజన్ కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి కేసీఆర్ ఆరోగ్యం త్వరగా కోరుకొని, ప్రజలకు తన సేవలు అందించాలని కోరుకుంటూ బుద్ధనగర్ లోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మద్ది యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత కేసీఆర్ ప్రమాదం జరగడం దురదృష్టకరమని,త్వరగా కోలుకొని యధావిధిగా ప్రజలకు సేవ చేయాలని కోరుకుంటూ రాముడుకి,శివుడికి, సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించామని యుగంధర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రీ పబ్లిక్ పోర్టు...

ఫేర్-ఫ్రీ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ అనేది అమాయక భావన కాదు. దాని అమలుకు సంబంధించి అనేక ట్రయల్స్, ప్రయోగాలు నిర్వహించారు.ప్రపంచ దేశాలలో మొదటిసారిగా అందరికీ ప్రజా రవాణాను ఉచితంగా కల్పించే విధానాన్ని 2020 ఫిబ్రవరి 29న లక్సెంబర్గ్ దేశం ప్రవేశపెట్టింది. తరువాత మాల్టా దేశం 2022 అక్టోబర్ 1న ప్రవేశపెట్టింది. 4 లక్షల 20 వేల మందికి పైబడిన జనాభా కలిగిన ఎస్టోనియా దేశ రాజధాని టాలిన్ నగరంలో, అలాగే మధ్యస్థ జనాభా కలిగిన పలు యూరోపియన్ నగరాలు, ప్రపంచంలోని అనేక చిన్న పట్టణాలు కూడా తమ ప్రజా రవాణా నెట్‌వర్క్‌లను జీరో-ఫేర్‌గా మార్చుకున్నాయి. బెల్జియంలోని హాసెల్ట్ నగరంలో 1997లోనే ఛార్జీలు రద్దు చేశారు. అమెరికా రాజధాని వాషింగ్టన్‌లో 14 గ్రామీణ రవాణా వ్యవస్థలు 2020 సంవత్సరం నుంచి శాశ్వతంగా జీరో-ఫేర్ విధానాన్ని అవలంభిస్తున్నాయి. ఇక్కడ 2022 సెప్టెంబర్ నుండి పలు లోకల్, అంతర నగర రవాణా వ్యవస్థలలో 18 ఏళ్లు లేదా అంతకంటే తక్కువ వయస్సు గల ప్రయాణీకులకు ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించారు. మన దేశంలో చూస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాల కోసం పథకాన్ని 2019 జూన్ 3న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రారంభించారు, దీని కింద ప్రభుత్వం ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని అమలు చేసింది. 2021 న తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కూడా బేసిక్ ఫేర్ పథకంతో ప్రభుత్వ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని ప్రకటించారు. కర్ణాటక రాష్ట్రంలో నాన్ ఎ.సి ప్రభుత్వ బస్సుల్లో విద్యార్థులు, మహిళలతోపాటు ట్రాన్స్జెండర్‌లకు ఛార్జీలు లేని ఉచిత బస్సు ప్రయాణాన్ని అందించే శక్తి అనే పేరిట పథకం 2023 జూన్ 11న ప్రారంభించారు. ఈ ప్రకటనను మహిళా జనాభాలోని విస్తారమైన వర్గాలు సంతోషంతో స్వాగతించాయి. దీని వలన అనేక ఉపయోగాలున్నాయి.వ్యక్తిగత వాహనాలు లేని మహిళలు, తక్కువ సామాజిక-ఆర్థిక నేపథ్యాలకు చెందిన మహిళలు ఎక్కువగా వారి నివాసానికి దగ్గరగా ఉన్న ప్రదేశాలలో ఉద్యోగాలు చేయవలసి వస్తుంది. ఇది వారికి అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాల సంఖ్యను పరిమితం చేస్తుంది. ఛార్జీల రహిత బస్సు ప్రయాణాన్ని అందించడం వల్ల మహిళలు ఇంటికి దూరంగా ఉన్న ఉద్యోగాలను కూడా చేసేందుకు వీలు కల్పిస్తుంది. ఇది శ్రామిక శక్తి భాగస్వామ్యాన్ని మెరుగుపరుస్తుంది. కుటుంబంపై ఆర్థిక భారాన్ని కూడా తగ్గిస్తుంది. బస్సులలో నగరాలలో మహిళలు ఉపాధి కొరకు వెళ్ళడం వలన ఇంతకు ముందు వారు పొందుతున్న వేతనాల కంటే ఎక్కువ సంపాదించుకోగలుగుతారు. ప్రస్తుతం తమ సంపాదనలో కొంత భాగాన్ని బస్ ఛార్జీల కోసం వెచ్చిస్తున్న మహిళలు ఆదా చేయగలుగుతారు. దీనిని విద్య లేదా ఆరోగ్య సంరక్షణ వంటి ఇతర ప్రాథమిక ఖర్చులకు ఉపయోగించుకుంటారు.కళాశాలల స్వంత బస్సుల చార్జీల మోత భరించలేక కేవలం దగ్గర్లో ఉన్న కారణాన్న బోధనలో నాణ్యతా ప్రమాణాలు లేకపోయినా కొన్ని కళాశాలలో బాలికలు తమ విద్యను కొనసాగిస్తున్నారు. ఇప్పుడు వీరు ఉచిత ప్రయాణం వలన నగరాలలో నాణ్యత కలిగిన విద్యను అభ్యసించగలుగుతారు.గ్రామీణ ప్రాంతాలకు చెందిన అనేక మంది మహిళలు వారి తక్కువ ఆదాయం కారణంగా నాణ్యమైన వైద్య సేవలను పొందలేకపోతున్నారు. తనిఖీలు, అపాయింట్‌మెంట్‌ల కోసం క్రమం తప్పకుండా ఒక నగరం నుండి మరొక నగరానికి ప్రయాణించేటప్పుడు అయ్యే ఖర్చులు ఎక్కువగా ఉంటున్నాయి. కాబట్టి ఈ పథకం కింద ప్రయాణానికి అయ్యే ఖర్చు లేకపోవడం వలన నాణ్యమైన చికిత్సలను పొందడానికి పట్టణాలకు పోవచ్చు. ఇది వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచవచ్చు.వ్యక్తిగత వాహనాలతో పోల్చితే బస్సు ప్రయాణం పర్యావరణానికి అనుకూలంగా మారుతుంది. తక్కువ ఇంధనంతో ఎక్కువ ప్రయాణీకులు వారి గమ్యాన్ని చేరుకోవచ్చు. కార్బన్ ఉద్గారాలను తగ్గించడంలో సహాయపడతాయి. సుమారుగా ఒక 50 వ్యక్తిగత వాహనాలలో వెళ్లేవారు ఒక బస్సులో వెళ్ళగలరు. రోడ్లపై ట్రాఫిక్ తగ్గుతుంది. మహిళలు షాపింగ్ చేయడానికి ఆసక్తి చూపుతారు. డబ్బులు పెట్టి ప్రయాణం చేసే మహిళల ఆలోచనా విధానంలో కూడా మార్పు వస్తుంది. సాధారణ బస్సులలో రద్దీ ఎక్కువ ఉండే సమయంలో ఏసీ బస్సులలో వెళ్ళడానికి ఆసక్తి చూపుతారు. దీనివల్ల ప్రభుత్వానికి ఆదాయం కూడా పెరుగుతుంది. రాష్ట్ర జి.డి.పి కూడా పెరుగుతుంది.కొంత మంది రాజకీయం చేయాలని ఈ పథకాన్ని విఫలయత్నం చేయడానికి రకరకాల కుయుక్తులు పన్నుతారు. కానీ పరిష్కారాలు వాళ్ళని తలదన్నే విధంగా ఉండాలి. బస్సు సర్వీసుల సమయపాలన, ఫ్రీక్వెన్సీ మెరుగుపరచాలి. మహిళలు పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌ను ఉపయోగించకుండా సిగ్గుపడటానికి మరొక కారణం అధిక రద్దీ. రద్దీ తరచుగా లైంగిక వేధింపులకు సహాయపడే పరిస్థితిని సృష్టిస్తుంది. దీనికి పరిష్కారంగా అప్పుడప్పుడు బస్సులలో మఫ్టీలో మహిళా పోలీసులు ప్రయాణించాలి. దీని కోసం ఒక ప్రత్యేకమైన స్క్వాడ్‌ని ఏర్పాటుచేయాలి. చివరి స్టాప్ వచ్చేంత వరకూ మహిళల భద్రతకు భరోసా కలిగించాలి. బస్ డ్రైవర్లు, కండక్టర్లు, సెక్యూరిటీ గార్డులు, టికెట్ కలెక్టర్లు మొదలైన ఫ్రంట్‌లైన్ పాత్రల్లో ఎక్కువ మంది మహిళలను నియమించడం ద్వారా మహిళల భద్రతను మెరుగుపరచవచ్చు. ప్రయాణించే మహిళల ఫీడ్ బ్యాక్ తీసుకోవడం, వారు ఎదుర్కొన్న సమస్యలు పరిష్కరించడానికి ఒక టోల్ ఫ్రీ నంబరును ఏర్పాటు చేయాలి. ప్రయోగాత్మకంగా ఈ విధానాన్ని సమీక్షించి, అవసరమైన దగ్గర మార్పులు చేర్పులు చేపట్టాలి. జనాదరణ పొందిన ఈ పథకం మహిళలు మరియు ట్రాన్స్‌జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణం రాజకీయ జిమ్మిక్ కాదని, ఇది మహిళా సాధికారతకు దారితీసే మొదటి అడుగు అని నమ్మకం కలిగించాలి. అప్పుడే అనుకున్న లక్ష్యాలను చేరుకోగలం.


నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకుంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలకు మీ కలం ద్వారా
ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలనుకుంటున్నారా? ఇంకెందుకు ఆలస్యం...?
మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి....
జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా, మండలాల వారీగా విలేకరులను ఆహ్వానిస్తుంది
అర్హత : నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగే సత్తా ఉండాలి
వివరాలకు ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి..:
సెల్ : 8886022523, 9000621111,9848725373

జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన దినపత్రికలో
పుట్టినరోజు / ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు రూ. 500
కోర్టు నోటీసులు / పబ్లిక్/ కంపెనీస్ నోటీసులు రూ. 600
Contact : 8886022523, 9000621111, 9948725373

Serves Members Serves People Connects Members
SNEHA CLUB
Pay Back to Society... Not to criticise any one...
All the donation to SNEHACLUB are exempted fromincome tax under section 80G of income tax act, 1961
Join & Support
Let this MISSION reach to the ROOTS of the SOCIETY for extending MUTUAL HELP
WE DARE ... to achieve what we wish
WE CARE ... to support us
Contact: 7416358036

జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన దినపత్రికలో
మంత్లీ అడ్వర్టైజ్‌మెంట్స్
4x5. Rs. 13,000/- p.m.
8x10. Rs. 24,000/- p.m.
12x10. Rs. 36,000/- p.m.
5 లైన్ల క్లాసిఫైడ్ యాడ్ రూ. 5000/- p.m.
Quarter Page (16x20) Ad (1st Page) Rs. 96,000/- p.m.
Contact : 8886022523, 9000621111, 9948725373

SNEHA MACS LTD Ph : 7660027682
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
స్నేహ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
మీ డిపాజిట్ 7 సం॥లకే రెట్టింపు (Double)
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు చదువుకు, పెళ్ళికోసం కానుకగా
5 సం.ల ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై 12% వడ్డీ
గత 20 సం॥లుగా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేద ప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ SOCIAL ENGINEERING చేస్తున్నాం
H.NO. NO. 6-2-19/3/12, 3rd Floor, Doulat Plaza, Lakdikapool, Hyderabad, Telangana.
Email : snehamacsltd@gmail.com

స్నేహ పెండ్లిపిలుపు
స్నేహ మ్యారేజ్ బ్యూరో
వివరాలకు :
https://snehapellipilupu.com/
9154958315

SNEHA MACS LTD Ph : 040-23233989
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
Regd. No. TS/ DCO/HYD/MACS/2017?314 Dt 30th May 2017
స్నేహ పెన్షన్ స్కీమ్
చేరండి ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోండి
01 జనవరి 2021 నుండి 7 సం॥ల పాటు డిపాజిట్ చేసిన వారికి డబుల్ ఎమౌంట్ ఇవ్వబడును
సంవత్సరానికి 11% వడ్డీ ఇవ్వబడును
మీ డిపాజిట్ లభించే వడ్డీ
రూ. 1,00,000/- రూ. 11,000/-
రూ. 5,00,000/- రూ. 55,000/-
రూ. 10,00,000/- రూ. 1,10,000/-
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు చదువుకు, పెళ్ళికోసం కానుకగా
మీ డిపాజిట్ 7 సం॥లకే రెట్టింపు (Double)
డాక్టర్ కె. శివభాగ్యారావు IRS, VRS చైర్మన్
ఎస్. రామకృష్ణ మాక్స్ ప్రెసిడెంట్, సెల్ : 9133312134

bahujan bazaar
మీరు కోరుకున్న పుస్తకాలు / ప్రొడక్ట్స్ మీ ఇంటికి వద్దకే చేర్చే ఆన్లైన్ షాపింగ్
To Order Visit : www.bahujanbazaar.in
Contact No. : 8886022523

# పార్లమెంట్ ఎన్నికలపైనే ఆశలు



హైదరాబాద్, డిసెంబర్ 13,: బీజేపీ అధ్యక్షుడిగా బండి సంజయ్ ఉన్న సమయంలో ఆ పార్టీ గ్రామీణ స్థాయిలోకి బలంగా వెళ్లింది. బండి సంజయ్ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తూ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. అంతేగాక, 2002, ఆగస్టు 29న ప్రారంభించిన ప్రజా సంగ్రామ యాత్ర ద్వారా రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో పాదయాత్ర చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటి రెండు అసెంబ్లీ ఎన్నికలు దాదాపు ఏకపక్షంగా సాగినప్పటికీ.. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం ప్రజల మద్దతు పొందేందుకు అధికార బీఆర్ఎస్‌తోపాటు ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బీజేపీ తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. మూడు పార్టీలూ తమదే అధికారం అంటూ ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్లాయి. అయితే ఈ రేసులో చివరికి కాంగ్రెస్ విజయం సాధించింది. బీఆర్ఎస్, బీజేపీ రెండు, మూడో స్థానానికి పరిమితమయ్యాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ కీలకంగా మారింది. అధికార బీఆర్ఎస్‌ను గద్దె దించడంలో కీలకపాత్ర పోషించిందనడం కాదనలేని వాస్తవం. 2014, 2018 ఎన్నికలతో పోలిస్తే బాగా పుంజుకున్న కమలం పార్టీ.. 2023లో అధికారంలోకి వస్తుందా అనిపించింది. కానీ,స్వ యంకృతాపరాధం.. ఆ పార్టీని మూడోస్థానానికి పరిమితం చేసింది. కాంగ్రెస్‌కు అధికారం కట్టబెట్టింది. ఒక్కమాటలో చెప్పాలంటే.. బీజేపీ పరిస్థితి ఎగిసి పడిన కెరటంలా మారింది. దాదాపు ఏడాదిన్నరగా బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా కనిపించిన పార్టీ.. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి మార్పు తర్వాత పూర్తిగా మారిపోయింది. కెరటం వెనక్కు వెళ్లిపోయినట్లుగా.. బీజేపీ గ్రాఫ్ వేగంగా పడిపోయింది.తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా బండి సంజయ్ ఉన్న సమయంలో ఆ పార్టీ గ్రామీణ స్థాయిలోకి బలంగా వెళ్లింది. బండి సంజయ్ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తూ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. అంతేగాక, 2002, ఆగస్టు 29న ప్రారంభించిన ప్రజా సంగ్రామ యాత్ర ద్వారా రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో పాదయాత్ర చేశారు. ఐదు విడతల యాత్రతో రాష్ట్రంలో పార్టీకి గతంలో కనీ వినీ ఎరుగని హైప్ వచ్చింది. ప్రజలంతా బీఆర్ఎస్‌ను గద్దె దించేది బీజేపీ మాత్రమే అని అనుకున్నారు. దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు బీజేపీవైపు చూశారు. సంజయ్ పాదయాత్రలో ప్రజల సమస్యలు వింటూ వారికి భరోసానిచ్చారు. మరోవైపు పార్టీ శ్రేణుల్లో జోష్ నింపారు. దీంతో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికార బీఆర్ఎస్ పార్టీకి గట్టి పోటీ ఇవ్వనుందని రాజకీయ విశ్లేషకులు కూడా భావించారు.జీహెచ్ఎంసీ ఎన్నికలు, జరిగిన ఉపఎన్నికల్లోనూ బీజేపీ మంచి ఫలితాలను సాధించింది. ఈ క్రమంలోనే పలువురు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నేతులు కూడా బీజేపీలో చేరడం ఆ పార్టీకి మరింత బలం చేకూరింది. దీనికి బండి సంజయ్ ప్రజాసంగ్రామయాత్రం మరింత ఊపు తెచ్చింది. ఈ క్రమంలో అనేక మంది నాయకులు బీజేపీలో చేరారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ఆరు నెలల ముందు.. బండి సంజయ్ పదవీకాలం ముగిసింది. అయితే అధిష్టానం అధ్యక్షుడిని మార్చొద్దని మొదట నిర్ణయించింది.కానీ వివిధ పార్టీల నుంచి బీజేపీలో చేరిన నేతలు ఎన్నికల వేళ.. అధ్యక్షుడి మార్పు కోసం పట్టుపట్టారు. అధిష్టానంపై ఒత్తిడి తెచ్చారు. అధ్యక్షుడిని మార్చకుంటే.. తావే మారిపోతామని అల్టిమేటం ఇచ్చారు. ఇలాంటి వలస నేతలకు సొంత పార్టీ నేతలు కూడా జత కలిశారు. దీంతో ఎన్నికల వేళ.. పార్టీని వీడితే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్తాయని భావించిన అధిష్టానం సంజయ్‌ను తప్పించింది. కేంద్రమంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డిని మరోసారి పార్టీ అధ్యక్షుడిగా చేసింది అధిష్టానం. దీంతో ఒక్కసారిగా రాష్ట్ర బీజేపీలో అయోమయ పరిస్థితి నెలకొంది. పార్టీ కార్యక్రమాలు క్రమంగా డీలాపడుతూ వచ్చాయి. ఈ క్రమంలోనే కర్ణాటక రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి జీవం పోసినట్లయింది. ఓ వైపు బీజేపీ వెనకపడినట్లు కనిపించడంతో కాంగ్రెస్ పార్టీ తన జోరును పెంచింది. కర్ణాటక కాంగ్రెస్ నేతలతోపాటు జాతీయ నేతలు తెలంగాణలో విస్తృతంగా పర్యటించారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకత్వం గ్రామస్థాయిలో విస్తృతంగా పర్యటించి పార్టీ శ్రేణులను మేలుకొలిపింది. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ పార్టీని ఎదుర్కొనే సత్తా ప్రస్తుతం బీజేపీ లేదని డిసైడ్ అయిన ప్రజలు.. కాంగ్రెస్ పార్టీ పుంజుకుందని భావించారు.ఇక తెలంగాణలో అధికార పార్టీ, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఒక్కటయ్యాయన్న వాదనను కాంగ్రెస్ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లింది. లిక్కర్ కేసులో కవితను అరెస్ట్ చేయకపోవడం, కేసీఆర్ అవినీతి పాలన చేస్తున్నాడని కేంద్ర మంత్రులు, స్వయంగా ప్రధాన మంత్రి ఆరోపించడం మినహా అవినీతి కట్టడికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అన్న భావనను ప్రజల్లో కల్పించాయి. ఎన్నికలకు నెల రోజులు గడువుందనగా ప్రధాని నరేంద్ర మోదీతోపాటు బీజేపీ అగ్రనతేలు తెలంగాణలో పర్యటించి మరోసారి బీజేపీని బలంగా మార్చే ప్రయత్నం చేశారు. బీసీ సీఎం నినాదం, ఎస్సీ వర్గీకరణ, పసుపు బోర్డు, గిరిజన యూనివర్సిటీ ప్రకటన చేశారు. కానీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోవడంతో ఆ పార్టీకి అనుకున్నంత స్థాయిలో ఫలితాలు రాలేదు. బీజేపీ అగ్రనేతలు చేసిన కీలక ప్రకటనలు కూడా బీజేపీని రెండోస్థానంలో కూడా నిలుపలేకపోయాయి. అధికార బీఆర్ఎస్ పార్టీపై ఉన్న ప్రజా వ్యతిరేకతను, రాష్ట్ర బీజేపీ నాయకత్వ లోపాలను తమకు అనుకూలంగా మార్చుకున్న కాంగ్రెస్ పార్టీ అనూహ్యంగా పుంచుకుని తెలంగాణలో అధికారానికి కావాల్సిన అసెంబ్లీ స్థానాల్లో గెలుపు నమోదు చేసి సంచలనం సృష్టించింది. దీంతో కాంగ్రెస్ పార్టీ పడిలేచిన కెరటంగా మారితే.. బీజేపీ మాత్రం లేచిపడిన కెరటంగా మారింది. ఇదంతా బీజేపీ స్వయంకృతాపరాధమే అని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అయితే భవిష్యత్‌పై మాత్రం ఆశలు ఉన్నాయంటున్నారు కమలం నేతలు. లోక్‌సభ ఎన్నికల్లో, 2028 అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటుతామని చెబుతున్నారు.

## మంత్రి కోమటిరెడ్డికి స్వల్ప అస్వస్థత



హైదరాబాద్: ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్న రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్వల్ప అస్వస్థత కు గురయ్యారు. సోమాజిగూడ యశోదా ఆస్పత్రిలో చేరారు. త్రోట్ ఇన్ఫెక్షన్ తో ఆస్పత్రిలో మంత్రి కోమటిరెడ్డి చేరారు. ఎన్నికల సమయంలోనూ అయన గొంతు నొప్పితో ఇబ్బంది పడ్డారు.

## రాజన్న హుండి లెక్కింపు .. దాదాపు రెండు కోట్ల ఆదాయం




వేములవాడ : రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రా జ రాజేశ్వర స్వామి దేవస్థానంలో హుండీ లెక్కింపు జరిగింది. నగదు రుపెనా ఒక కోటి 99 లక్షల 34 వేల 997 రూపాయలు, బంగారం 203 గ్రాములు, వెండి 10 కిలోల 100 గ్రాములు ఆదాయం సమకూరిన్నట్లు ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్ తెలిపారు. కార్తీకమాసం పర్వదినాన్ని పురస్కరించుకొని రాజన్నను ప్రతిరోజు వేలాది మంది భక్తులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారని తెలిపారు. ఆర్జిత సేవల ఆదాయం కాకుండా కేవలం హుండీ ద్వారానే దాదాపు రెండు కోట్ల ఆదాయం సముకూరిన్నట్లు ఈవో చెప్పారు. హుండీ లెక్కింపులో ఆలయ సిబ్బందితోపాటు స్వచ్ఛంద సేవ సభ్యులు పాల్గొన్నారు. ఆలయ ఎస్పీఎఫ్ సిబ్బంది సీసీ కెమెరాల ద్వారా హుండీ కౌంటింగ్ పర్యవేక్షించారు.

## టీఎస్పీఎస్సీలో వరుస రాజీనామాలు...!




హైదరాబాద్, డిసెంబర్ 13, :టీఎస్పీఎస్సీలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. సోమవారం సాయంత్రం చైర్మన్ జనార్ధనరెడ్డి రాజీనామా చేయగా, నిన్న సాయంత్రం బోర్డు సభ్యుడు ఆర్. సత్యనారాయణ రిజైన్ చేశారు. మరికాసేపటికే మిగతా నలుగురు బోర్డు సభ్యులూ రాజీనామాలను అందించారు. సభ్యులు బండి లింగారెడ్డి, కోట్ల అరుణకుమారి, సుమిత్రా ఆనంద్, కారెం రవీంద్ర రెడ్డి తమ పదవులకు రాజీనామా చేశారు. అయితే, చైర్మన్ రాజీనామాను గవర్నర్ ఇంకా ఆమోదించలేదు. అది అలా ఉండగానే సభ్యులు పదవుల నుంచి తప్పుకున్నారు. తాను ఏ తప్పూ చేయలేదని, అయినా ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా తప్పుకుంటున్నానని సత్యనారాయణ తన లేఖలో పేర్కొన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో తాము బాధ్యతలు నిర్వర్తించే వాతావరణం లేదన్నారు. ఉద్యోగార్థుల ఆకాంక్షలను గౌరవిస్తూ కొత్త కమిషన్ ఆధ్వర్యంలోనే నియామకాలు జరగాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. తాను ఎప్పుడూ విద్యార్థులు, నిరుద్యోగుల పక్షమే అని స్పష్టంచేశారు. యువత ఆశలు, ఆకాంక్షలు వీలైనంత త్వరగా నెరవేరాలని కోరుకుంటున్నట్లు సత్యనారాయణ పేర్కొన్నారు. టీఎస్పీఎస్సీ సమగ్ర ప్రక్షాళన దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్న నేపథ్యంలో ఈ రాజీనామాలకు ప్రాధాన్యం ఏర్పడింది. ఇదిలా ఉండగా, టీఎస్పీఎస్సీకి కొత్తగా ఏర్పాటు చేయబోయే బోర్డును ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా తీసుకుంది. రాజకీయాలకు దూరంగా ఉన్నవారిని ఆ పదవుల్లో నియమిం చాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. అందులో భాగంగానే విద్యావేత్తలు, ప్రొఫెసర్లకు టీఎస్పీఎస్సీలో అవకాశం ఇచ్చే ఆలోచనలో ఉన్నారు. పేపర్ లీకేజీలు, పరీక్షల వరుస వాయిదాలతో మసకబారిన బోర్డు ప్రతిష్ఠను తిరిగి పునరుద్ధరించడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అయితే, ఇప్పటికే ఇచ్చిన నోటిఫికేషన్లను కొనసాగిస్తూ వాటికి పరీక్షలు నిర్వహిస్తారా.. లేదా వాటిని రద్దు చేసి పోస్టుల సంఖ్యను పెంచి కొత్తగా నోటిఫికేషన్లు ఇస్తారా.. అన్న విషయమై స్పష్టత రావాల్సి ఉంది.

**సీఎం సీరియస్**

ఉద్యోగ నియామకాలు, ఉద్యోగ ప్రవేశ పరీక్షలు సమర్థవంతంగా నిర్వహిస్తున్న యూపీఎస్సితోపాటు ఇతర రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల పనితీరును అధ్యయనం చేసి సవివరమైన నివేదిక సమర్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నియామకాలు, నోటిఫికేషన్లకు సంబంధించి ఈరోజు డా. బి. ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సీఎం కార్యదర్శి శేషాద్రి, డీజీపీ రవి గుప్తా, అడిషనల్ డీజీ సీవీ ఆనంద్, టీ.ఎస్.పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి అనితారామచంద్రన్, ఆర్థిక శాఖ కార్యదర్శి టీ.కె. శ్రీదేవి, సిట్ స్పెషల్ అధికారి శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు. న్యూ ఢిల్లీలోని యూపీఎస్సీతో సహా పలు రాష్ట్రాలకు ఉన్నతాధికారుల బృందాన్ని పంపి అక్కడి నియామకాల ప్రక్రియపై అధ్యయనం చేసి నివేదిక రూపొందించి సమర్పించాలని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఉద్యోగ నియామకాలు అత్యంత పారదర్శకతతో చేపట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. టీఎస్‌పీఎస్సి చైర్మన్, సభ్యుల నియామకాలకు సుప్రీమ్ కోర్ట్ జారీ చేసిన గైడ్ లైన్స్ కు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా ఉండే విధంగా తగు మార్గదర్శకాలను రూపొందించాలని సీఎం ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ కు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని, కావాల్సిన సిబ్బందిని ఇతర సదుపాయాలను వెంటనే కల్పించాలని అధికారులను ఆదేశించారు.

## 24 గ్యాస్ కంపెనీల దగ్గర మహిళల క్యూ

హైదరాబాద్, డిసెంబర్ 13, : హైదరాబాద్ లోని గ్యాస్ ఏజెన్సీల వద్ద జనం బారులు తీరుతున్నారు. సిలిండర్ రూ. 500కే అందిస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రకటించడంతో సబ్సిడీ సిలిండర్ కోసం ఏజెన్సీల వద్ద బారులు తీరుతున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి ఇటీవలే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.అయితే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ లను అధికారం చేపట్టిన 100 రోజుల్లోనే అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీనిచ్చింది.ఈ నేపథ్యంలోనే డిసెంబర్ 9న సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో రెండు గ్యారంటీ లను ప్రారంభించారు.అందులో ఒకటి మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం మరియు ఆరోగ్యశ్రీ రూ. 10 లక్షలకు పెంపు.... ఈ రెండు పథకాలను రేవంత్ రెడ్డి ఇటీవలే ప్రారంభించారు.మిగిలిన నాలుగు గ్యారెంటీల్లో మరో కీలకమైన గ్యారంటీ రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ పథకం? ఎన్నికల ప్రచారంలో ఈ స్కీం ను కాంగ్రెస్ నేతలు బాగా వాడుకున్నారు. అధికారంలోకి రాగానే ఈ స్కీం అమలు చేస్తామని అభయం ఇచ్చారు. అనుకున్నట్టుగానే కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ప్రజల దృష్టి మరీ ముఖ్యంగా మహిళల దృష్టి అంతా ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ల పై పడింది. ఈ క్రమంలోనే ఎలాగైనా సిలిండర్ దక్కించుకోవాలని హైదరాబాద్ ఎల్పీజీ పంపిణీ కేంద్రాలకు ప్రజలు క్యూలు కడుతున్నారు.హైదరాబాద్ నగరంలోని ముషీరాబాద్, భవాని నగర్,సంతోష్ నగర్, టోలిచౌకి, అల్వాల్, సనత్ నగర్,మలక్ పేట్ సహా నగరంలోని అనేక ప్రాంతాల ప్రజలు ఈకేవైసీల కోసం ఏజెన్సీల వద్ద బారులు తీరారు. ఇదిలా ఉంటే ఏజెన్సీల సిబ్బంది మాత్రం మహాలక్ష్మి పథకానికి ఈ కేవైసికి సంబంధం లేదని,ముమ్ముందు అవసరాలకు ఈకేవైసి చేయించడం మంచిదేనని చెబుతున్నారు.ఇటు హైదరాబాద్ తో పాటు తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం,మెదక్ జిల్లాలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది.

## కనీస సామర్థ్యాలు సాధించాలి: మండల విద్యాశాఖాధికారి వై ప్రభాకర్



మధిర రూరల్ డిసెంబర్ 13 ప్రజా పాలన ప్రతినిధి ఈ సంవత్సరం 2023-24 విద్యాసంవత్సరంనకు మొదటి కాంప్లెక్స్ సమావేశం మాటూరు కాంప్లెక్స్ పరిధిలో మాటూర్ ఉన్నత పాఠశాలనందు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీ చెరుపల్లి శ్రీహరి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖాధికారి శ్రీ వై ప్రభాకర్ తొలిమెట్టుపై చక్కని సందేశాన్ని ఇస్తూ పిల్లలందరూ కనీస సామర్థ్యాలు సాధించాలని, ఉపాధ్యాయులందరు ఆ లక్ష్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం గత ఐదు సంవత్సరాలు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా సేవలందించినటువంటి దీవి సాయి కృష్ణమాచార్యులుకి ఘనసన్మాన%శీ% చేయడం జరిగింది.ఈ సమావేశం లో పూర్వ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీ సాయి కృష్ణమాచార్యులు, కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ సంగు కృష్ణాంజనేయులు,కాంప్లెక్స్ పరిధిలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు తొలిమెట్టు రిసోర్స్ పర్సన్ లు పాల్గొన్నారు.

## రెండో రోజుకు చేరిన గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మె



మధిర డిసెంబర్ 13 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆర్.సి.డిసెంబర్ 13. గ్రామీణ తపాల ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని, అపరిష్కృతంగా ఉన్న కోరికలను వెంటనే ఆమోదించాలని కోరుతూ మధిర సబ్ పోస్ట్ ఆఫీస్ ఎదురుగా గ్రామీణ తపాలా ఉద్యోగులు నిరవధిక సమ్మె చేశారు. ఈ సందర్భంగా గ్రామీణ తపాలా సంఘం ఖమ్మం జిల్లా నాయకులు రావురి రామారావు, బ్రాంచ్ సెక్రటరీ ముప్వా రామకృష్ణలు మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులను బానిసలుగా చూస్తున్నారని, వెట్టి చాకిరి చేస్తున్నారని, స్వాతంత్రానికి ముందు నుంచి పని చేస్తున్న ఈ వ్యవస్థను ఇంతవరకు పర్మినెంట్ చేయలేదని, కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని గ్రామీణ తపాల ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, 12, 24, 36 సంవత్సరాల చొప్పున ప్రతి 12 సంవత్సరాలకు రెండు ఇంక్రిమెంట్లు చొప్పున ఇవ్వాలని, సీనియార్టీని గౌరవించాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, గ్రాట్యుటి ఐదు లక్షలకు పెంచాలని,మెడికల్ సౌకర్యం కల్పించాలని, కమలేష్ చంద్ర కమిటీ చేసిన సిఫార్సు లను తుంగలో తొక్కకుండా వెంటనే అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ తపాలా ఉద్యోగులు ఎస్కే పాషా,ఏడుకొండలు, జానయ్య,బిక్కి వెంకటేశ్వరరావు, సాలిక శ్రీను,శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.డి.ఎఫ్ నిధులతో మంజూరైన సైడ్ డ్రైయిన్ కు శంకుస్థాపన చేసిన మున్సిపాలిటీ కౌన్సిలర్ ఎర్రగుంట లక్ష్మి



మధిర డిసెంబర్ 13 ప్రజాపాలన ప్రతినిధి పట్టణంలో 21 డివిజన్ ఆర్సీఎం చర్చి వెనుక మధిర పట్టణ అభివృద్ధిలో భాగంగా ఎస్.డి.ఎఫ్ నిధులతో మంజూరైన కాలువకు సైడ్ డ్రైన్ ను మున్సిపాలిటీ కౌన్సిలర్ లిఎర్రగుంట లక్ష్మిలి శంకుస్థాపన చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎర్రగుంట రమేష్, డివిజన్ అధ్యక్షుడు కోట నాగరాజు, నరసింహారావు, కోట రంజిత్ మొదలగు వారు పాల్గొన్నారు

# చెయ్యెత్తి జై కొడుతున్న మున్సిపాల్టీలు

అదిలాబాద్, డిసెంబర్ 13 ,:తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతోపాటు స్థానిక సంస్థల్లో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. రాష్ట్రంలో అధికారంలో లేకపోవడం, స్థానికంగా పార్టీ అభ్యర్థులు కూడా గెలవకపోవడంతో భారాస పార్టీకి చెందిన స్థానిక సంస్థల మెజార్టీ ప్రజాప్రతినిధులు ప్రత్యామ్నాయంగా 'చేయి' పట్టుకునే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. 'కారు' దిగి 'హస్తం' గూటికి చేరేందుకు ప్రయత్నిస్తున్నారు. పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికలకు ఆరు నెలలోపు జరుగనున్నాయి. దీంతో వచ్చే ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ తరఫున పోటీ చేయాలని ప్రస్తుత బీఆర్ఎస్ సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు భావిస్తున్నారు. ఇక మున్సిపల్ ఎన్నికలకు మరో ఏడాది గడువు ఉండడంతో చైర్మన్/చైర్‌పర్సన్, వైస్ చైర్మన్/వైస్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసానికి కాంగ్రెస్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లు పావులు కదుపుతున్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 90 శాతం మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ పాలకవర్గాలే ఉన్నాయి. పదేళ్లుగా బీఆర్ఎస్ అధికారంలో ఉండడంతో అన్ని మున్సిపాలిటీలను బీఆర్ఎస్ తన ఖాతాలో వేసుకుంది. అయితే ఇప్పుడు బీఆర్ఎస్ ఓడిపోవడంతో, విపక్షంలో ఉన్న కాంగ్రెస్ నేతలు వాటిని తమ ఖాతాలో వేసుకునేందుకు పావులు కదుపుతున్నారు.ప్రస్తుతం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని తెలంగాణలోని బెల్లంపల్లి, మంచిర్యాల మున్సిపాలిటీల్లో ప్రస్తుత చైర్మన్, వైస్ చైర్మన్‌పై అవిశ్వాసానికి కాంగ్రెస్ నేతలు ప్రయత్నం చేస్తున్నారు. బెల్లంపల్లిలో మొన్నటి వరకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఉండగా, ఇప్పుడు కాంగ్రెస్ గెలిచింది. దీంతో కాంగ్రెస్ కౌన్సిలర్లు అవిశ్వాస అస్త్రం సంధించారు. ఈమేరకు కమిషనర్‌కు పార్టీలకు అతీతంగా సంతకాలతో లేఖ ఇచ్చారు. ఇక మంచిర్యాలలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. మొన్నటి వరకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే దివాకర్‌రావు ఉన్నారు. ఇప్పుడు అక్కడ కాంగ్రెస్ నేత ప్రేమ్‌సాగర్‌రావు గెలిచారు. దీంతో మంచిర్యాల మున్సిపాలిటీ పాలకవర్గంపై అవిశ్వాసానికి రహస్యంగా మంతనాలు జరుపుతున్నారు.నిర్మల్, ముథోల్ స్థానాలను మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలిచింది. ఖనాపూర్‌లో కాంగ్రెస్ విజయం సాధించింది. ఈ మూడు నియోజకవర్గాల్లోనూ మొన్నటి వరకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నారు.వారు ఈసారి ఓడిపోయారు. దీంతో ఆ పార్టీ శ్రేణులు అంతర్మథనంలో పడ్డాయి. నిర్మల్ పురపాలక సంఘం చైర్మన్‌తోపాటు మెజార్టీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీకి చెందిన జిల్లాలోని సీనియర్ నాయకులతో మంతనాలు జరుపుతున్నట్లు తెలిసింది. నిర్మల్ పురపాలక సంఘంలో 42 వార్డులు ఉండగా.. 2020 జనవరిలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ 30, కాంగ్రెస్ 7, ఏఐఎంఐఎం రెండు స్థానాలు కైవసం చేసుకోగా.. స్వతంత్రులు ఇద్దరు, బీజేపీ నుంచి ఒక్కరు గెలుపొందారు. కొన్ని నెలలు గడిచిన తర్వాత కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన కౌన్సిలర్లు ఒక్కొక్కరూ పార్టీలు మారారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నుంచి ఒక్క కౌన్సిలర్ కూడా లేరు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఆ పార్టీలో చేరేందుకు బీఆర్ఎస్‌కు చెందిన 16 మంది కౌన్సిలర్లు సుముఖత వ్యక్తం చేస్తున్నారు. మిగతా 14 మందిలో ఒకరు మూడు నెలల క్రితం బీజేపీలో చేరారు. మరో ఆరుగురు కూడా అందులో చేరడానికి ఆసక్తి చూపిస్తున్నారు. మిగిలిన ఏడుగురు ఎటూ తేల్చుకోలేకపోతున్నారు.ఇక కొత్తగా ఏర్పడిన ఖానాపూర్ పట్టణంలో 12 వార్డులు ఉండగా.. అప్పుడు జరిగిన ఎన్నికల్లో భారాస ఆరు, కాంగ్రెస్ అయిదు, ఒక స్థానంలో బీజే పీ గెలిచింది. గతేడాది ఇక్కడి మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్‌పై తొమ్మిది మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మాన నోటీసును అప్పటి జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డికి అందించారు. ఆ సమయంలో రాష్ట్రవ్యాప్తంగా చాలా పురపాలక సంఘాల చైర్మన్లపై అవిశ్వాస తీర్మానాల అలజడి నెలకొనగా.. కొత్త మున్సిపల్ చట్టం ప్రకారం 'పుర'పాలకవర్గం కొలువుదీరి నాలుగేళ్లు పూర్తయితేనే అవిశ్వాస తీర్మాన నోటీసు ఇచ్చే అవకాశం ఉంది. ఆ సమయంలోనే అవిశ్వాస తీర్మాన నోటీసులపై ప్రభుత్వం స్పందించలేదు. వచ్చే జనవరి నెలాఖరుతో నాలుగేళ్ల 'పుర'పాలన ముగియనున్న నేపథ్యంలో ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు ఇక్కడి పురపాలక సంఘంలో తొమ్మి మంది కౌన్సిలర్లు సమాయత్తమవుతున్నట్లు తెలిసిందిఇక నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మున్సిపాలిటీలోనూ ప్రస్తుత పాలకవర్గంపై అవిశ్వాసానికి కౌన్సిలర్లు కసరత్తు చేస్తున్నారు. మంగళవారం మెజారిటీ కౌన్సిలర్లు రహస్యంగా సమావేశమయ్యారు. మొన్నటి వరకు ఆర్మూర్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఉండగా, ప్రస్తుతం అక్కడ బీజేపీ గెలిచింది. దీంతో వీళ్లు కూడా పాలకవర్గాన్ని దించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. 26 మంది కౌన్సిలర్లు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. అవిశ్వాసానికి అనుమతి ఇవ్వాలని కోరారు.

## బెల్టు షాపుల మూసివేత దిశగా అడుగులు



హైదరాబాద్, డిసెంబర్ 13,: గ్రామాల్లోని బెల్ట్ షాపులతో యువత మద్యానికి బానిస అవుతుందని తెలంగాణలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకోబోతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని బెల్ట్ షాపుల మూసివేతకు ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఎక్సైజ్ శాఖ అధికారులు గ్రౌండ్ వర్క్ చేస్తున్నారని టాక్. బెల్ట్ షాపులను క్లోజ్ చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం విషయం తెలిసిందే. హామీ ఇచ్చిన విధంగా అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో బెల్ట్ షాపులను క్లోజ్ చేసేందుకు సర్కారు కసరత్తు ప్రారంభించినట్లు విశ్వసనీయ సమాచారం.తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 2 వేల 620 వైన్ షాపులు ఉన్నాయి. వైన్స్ షాపులకు అనుబంధంగా గ్రామాల్లో లక్షకు పైగా బెల్ట్ షాపులు ఉన్నాయి. తెలంగాణలో మొత్తం12 వేల 769 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఒక్కో గ్రామంలో 6 నుంచి 10కి పైగా బెల్ట్ షాపులు ఉన్నట్లు అంచనా. ఈ లెక్కన చూసినట్లైతే.. రాష్ట్రంలో లక్ష 10 వేలకు పైగా మందు షాపులు ఉన్నాయి. అయితే బెల్ట్ షాపులు క్లోజ్ చేయకుంటే వారిపై కేసులు పెట్టేలా ఎక్సైజ్ శాఖ కసరత్తు చేస్తుందట. లిక్కర్?అమ్మకం?ద్వారా ప్రభుత్వానికి సంవత్సరం రూ.36 వేల కోట్ల ఆదాయం వస్తుంది. రీసెంట్‌గా ఎన్నికల కోడ్?వల్ల బెల్టుషాపులు బంద్?చేశారు. కొత్త లైసెన్స్‌ల వ్యాపారం డిసెంబర్1 నుంచి స్టార్ట్ అయ్యింది. ఎన్నికల అనంతరం మళ్లీ కొత్తగా బెల్టుషాపులతో అగ్రిమెంట్లు జరుగుతున్నాయి. హోల్?సేల్, రిటైల్?పేరుతో రెండు రకాల లిక్కర్?దందా నడుస్తుంది. కాగా గ్రామాల్లో బెల్టుషాపులు తీసేస్తే ప్రభుత్వానికి ఏటా సుమారు రూ.16 వేల కోట్ల ఆదాయం తగ్గవచ్చని ఎక్సైజ్?శాఖ అంచానా వేస్తుంది.

# ఎల్బీ నగర్ నియోజకవర్గంలో ఓటమి....

హైదరాబాద్, డిసెంబర్ 13,: ఇటీవల ముగినిన అసెంబ్లీ ఎన్నికలలో ఎల్బీ నగర్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి ఓటమి సర్వత్రా చర్చనీయాంశంగా మారింది . ఈ నియోజకవర్గంలో మొత్తం 11 డివిజన్లు ఉండగా 9 డివిజన్లలో బీజేపీ కార్పొరేటర్లు ఉన్నారు. క్షేత్ర స్థాయిలో ఎంతో పటిష్టంగా ఉండడంతో ఇక్కడి నుండి పోటీ చేసిన సామ రంగారెడ్డి విజయం ఖాయమని అందరూ అంచనా వేశారు. అయితే ఫలితం మాత్రం అందుకు విరుద్ధంగా రావడం అందరిని ఆలోచించేలా చేసింది. ఎక్కడ తేడా వచ్చింది? పార్టీకి చెందిన కార్పొరేటర్లు అందరూ అభ్యర్థి విజయం కోసం పని చేయలేదా ? ఇతర పార్టీల ప్రలోభాలకు లొంగి సొంత పార్టీ అభ్యర్థికి వెన్నుపోటు పొడిచారా ? అనే చర్చ నియోజకవర్గం వ్యాప్తంగా వినబడుతోంది. ఎల్బీ నగర్ నియోజకవర్గం నుండి సామరంగారెడ్డి పోటీ చేసి బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ రెడ్డి చేతిలో ఓటమి పాలయ్యారు. తొమ్మిది డివిజన్లలో పార్టీ కార్పొరేటర్లు ఉన్నా ఎందుకు చతికిల పడింది, ఓటమికి గల కారణాలను పార్టీ నాయకత్వం విశ్లేషిస్తోంది. తాజా ఎన్నికలలో సుధీర్ రెడ్డికి 1,11,380 రాగా బీజేపీ నుండి పోటీ చేసిన



సామరంగారెడ్డికి 89,075 సాధించారు. నియోజకవర్గానికి అంతగా పరిచయం లేని కాంగ్రెస్ నేత మధు యాష్కిగౌడ్ 83,273 ఓట్లు పొందడం గమనార్హం.ఎల్బీ నగర్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి, పార్టీ కార్పొరేటర్ల మధ్య సమన్వయం లోపించందనే ప్రచారం జరుగుతోంది. ఎన్నికల ప్రచారంలో కావాలనే కొంత మంది కార్పొరేటర్లు పాల్గొనలేదని, పాల్గొన్న వారు కూడా తూతూ మంత్రంగా ప్రచారం చేశారని, అభ్యర్థి గెలుపుకు పూర్తి స్థాయిలో పని చేయలేదనే టాక్ వినబడుతోంది. క్షేత్ర స్థాయిలో కార్పొరేటర్లు, ఇతర నాయకులు, కార్యకర్తలను కలుపుకుని ముందుకు పోవాల్సిన అభ్యర్థి సామ రంగారెడ్డి కూడా వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారని గుసగుసలు వినబడుతున్నాయి. వారి మధ్య ఉన్న అంతర్గత విభేధా లు ఫలితాలను తారు మారు చేశాయి ఎల్బీ నగర్ ని యోజకవర్గంలో బీజేపీ పార్టీకి ఉన్న పట్టు ఆ పార్టీ గెలిచిన కార్పొరేటర్ల సంఖ్య చూస్తేనే అర్థం అవుతుండగా ఓటమి పాలుకావడం చర్చనీయాంశంగా మారింది.ఎల్బీ నగర్ నియోజకవర్గంలో బీజేపీ రెండవ స్థానంలో నిలిచింది. సుమారు 22,305 ఓట్ల తో బీఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించారు . నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్పొరేటర్లు ముందుకు వచ్చి ప్రచారంలో దూకుడు కనబరచి ఉంటే ఇక్కడ బీజేపీ గెలిచే అవకాశాలు ఉండేవి. దీనికితోడు వ్యూహాత్మకంగా ప్రచారం చేయకపోవడం కూడా ఓటమికి కారణంగా కనబడుతోంది. ఎన్నికల ప్రచారంలో భా గంగా ప్రతి కాలనీ, బస్తీలలో పాదయాత్ర చేయవలసి ఉండగా చాలా చోట్ల బీజేపీ శ్రేణులు ప్రచారమే నిర్వహించలేదు. కనీసం ఓటర్లను కలిసే ప్రయత్నం కూడా చేయలేదు. దీంతో పార్టీకి ఓటు వేయాలనే అభిమానం ఉన్నా ఓటర్లు ఇతర పార్టీలకు ఓట్లు వేశారు. డివిజన్లలో అభ్యర్థిని తీసుకువచ్చి ప్రచారం నిర్వహించాల్సిన కార్పొరేటర్లు ఏ మాత్రం పట్టించుకోకపోవడం భారీ మూల్యం చెల్లించాల్సి వచ్చింది. శాసనసభ ఎన్నికల ఫలితాలు రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలపై తీవ్రంగా ప్రభావం చూపే అవకాశం ఉంది. తాజా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు దీనిని రుజువు చేస్తున్నాయి. 2018 ఎన్నికలలో సుధీర్ రెడ్డి కాంగ్రెస్ నుండి పోటీ చేసి విజయం సాధించినప్పటికీ తర్వాత 2020లో జరిగిన గ్రేటర్ ఎన్నికలలో 11 డివిజన్లను బీజేపీ గెలుచుకుంది. అనంతరం లింగోజీగూడ కార్పొరేటర్ మరణించడంతో డివిజన్ కు జరిగిన ఉప ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించగా ఇటీవల బీజేపీ కార్పొరేటర్ ఒకరు బీఆర్ఎస్ లో చేరడంతో వీరి సంఖ్య 9కి తగ్గింది. నియోజకవర్గంలో ఇంత మంది బీజేపీ కార్పొరేటర్లు ఉన్నా ఎమ్మెల్యే సీటును గెలుచుకోకపోవడం పార్టీ పరిస్థితికి అద్దం పడుతోంది. ఇలాగే కొనసాగితే మరో ఏడాది తర్వాత జరిగే జీహెచ్ఎంసీ ఎన్నికలలో బీజేపీ కార్పొరేటర్లు తిరిగి విజయం సాధించడం అంత సులువు కాదనే టాక్ వినబడుతోంది.

# టీపీసీసీ అధ్యక్షుడిగా బీసీ నేత



హైదరాబాద్, డిసెంబర్ 13,: తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తరువాత కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల పై ఫోకస్ పెట్టింది.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తేవడంలో కీలక పాత్ర పోషించిన రేవంత్ రెడ్డి ప్రస్తుతం బిజిబిజీగా ఉన్నారు. ఇటు టీపీసీసీ చీఫ్ గా.. అటు ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్నారు. సీఎంగా అన్ని వ్యవహారాలను చూస్తూనే.. పార్టీ కార్యక్రమాలను భుజాన వేసుకుని ముందుకు నడిపిస్తున్నారు. ఈ తరుణంలో పూర్తిస్థాయిలో పీసీసీ నియామకంపై గాంధీభవన్ లో జోరుగా చర్చ జరుగుతుంది. పార్లమెంట్ ఎన్నికలకు 3 నేలలు మాత్రమే ఉండడంతో పార్టీని మరింత బలోపేతం చేయడంపై దృష్టి సారించింది. 17 స్థానాల్లో దాదాపు 15 ? 16 స్థానాలు కైవసం చేసుకోవాలని భావిస్తున్నారు.. అందులో భాగంగా పూర్తి స్థాయి పీసీసీ నియామకంపై హైకమాండ్ దృష్టి పెట్టింది.అయితే, ముఖ్యమంత్రిగా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు ఉండడం, డిప్యూటీ సీఎంగా ఎస్సి సామజిక వర్గం నుండి ప్రాతినిధ్యం వహిస్తుండడంతో పీసీసీ పదవి బీసీలకు ఇవ్వనున్నారనే చర్చ జరుగుతుంది. అయితే పీసీసీ ఆశిస్తున్న వారిలో సీనియర్ నేతలైన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మధుయాష్కి గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, అంజన్ కుమార్ యాదవ్ ల పేర్లు వినిపిస్తున్నాయి. పీసీసీ బీసీలకు ఇస్తే.. బీసీలకు న్యాయం జరుగుతుందని భావిస్తున్నారు. అప్పుడు కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయంలో సమ ప్రాధాన్యత కల్పిస్తుందని ఎన్నికల్లో కూడా అన్ని వర్గాల వారు అండగా నిలబడే అవకాశం ఉందని చర్చ జరుగుతుంది.మంత్రి వర్గంలో మైనార్టీలకు స్థానం లేకపోవడంతో ఒకవేళ పీసీసీ మైనారిటీలకు అవకాశం కల్పిస్తే.. సీనియర్ నేత షబ్బీర్ అలీ కి ఇచ్చే అవకాశం ఉంది. షబ్బీర్ అలీ సీఎం రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు.. ముందు నుంచి రేవంత్‌కి అండగా ఉన్నారు. షబ్బీర్ అలీని మంత్రి వర్గంలోకి తిసుకోవాలని సీఎం భావిస్తున్నారు. ఒకవేళ ఆయనకు మంత్రి పదవి దక్కకపోతే పీసీసీ రెసులో ఉండే అవకాశం ఉంది. వీరితో పాటు గతంలో పీసీసీ ఆశించి ఎన్నికల్లో ఓటమి చెందిన జగ్గారెడ్డి, జీవన్ రెడ్డి లు సైతం పీసీసీ ఆశిస్తున్నట్లు సమాచారం.. ఒకవేళ సామాజిక సమీకరణలను అధిష్టానం దృష్టిలో పెట్టుకుంటే బీసీలకే పీసీసీ వచ్చే అవకాశం ఉందని గాంధీభవన్ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతుంది.

## ఓం నమశ్శివాయ మృత్యుంజయ స్వామి దేవాలయంలో ముగింపు కార్తీక మాసం ప్రత్యేక అభిషేకాలు

మధిర డిసెంబరు 13 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు రెండో కాశీగా పిలవబడుతున్న మృత్యుంజయ స్వామి దేవాలయంలో కార్తీకమాసంలో ముగింపు సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించిన భక్తులు కార్తీకు మాసం లో శివాలయంలో పోలి పాడ్యమి సందర్భంగా రెండో కాశీగా పిలవబడుతున్న మృత్యుంజయ స్వామి



వారి దేవాలయంలో నది స్థానం దీపారాధన మృత్యుంజయ స్వామి వారి శివాలయంలో ప్రత్యేక అభిషేకాలు ఓం నమశ్శివాయ మృత్యుంజయై నమః అంటూ మారుమోగిన పలు దేవాలయాలు మండలం పరిధిలో అనేక దేవాలయాలను కార్తీక మాసం ముగింపు రోజు కావడంతో మండలం పరిధిలో అనేక గ్రామాల్లో దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి అభిషేకాల చేసి తెల్లవారుజాము దీపారాధన చేసి అనేక దేవాలయాలు భక్తులు తో సందడి మొదలైనది అనేక దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి దీపారాధనలతో అలంకరించి భక్తులకు స్వామివారి పూజలు నిర్వహించారుఈరోజు కార్తీక మాసం చివరి రోజు పాడ్యమి కావటంతో భక్తులతో శివాలయంకిక్కిరిసిపోయిందిశివనామస్మరణతో దద్దరిల్లిన మధిర శివాలయం ముఖ్యంగా మహిళలు దంపతులతో కలిసివచ్చి దీపాలు వెలిగించారులి. లికార్తీకదీపం అలంకరణతో శోభాయమానంగా శివాలయం చూడముచ్చటగా ఉందిమాలధారులు శివలింగం వద్ద ప్రత్యేక అర్చనలు చేశారు. వందలాదిగా భక్తులు శివ దర్శనం చేసుకుని తమ కోరికలను విన్నవించుకొన్నారు. అనంతరం భక్తులకు దేవాలయ కమిటీ తీర్థప్రసాదాలు అందించారు ఈ కార్యక్రమంలో భక్తులు అర్చకులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాల్లోనూ అవిశ్వాసం..!.

ఖమ్మం, డిసెంబర్ 13,: ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకుపై కాంగ్రెస్ పార్టీ కన్ను పడింది. రాష్ట్రంలో అధికార మార్పిడి జరగడంతో ఊహించని విధంగా పెను మార్పులు చోటు చేసుకుంటున్న పరిస్థితి సర్వసాధారణంగా మారింది. ఈ క్రమంలోనే తెలంగాణలోని 54 కార్పొరేషన్ ఛైర్మన్ పదవులకు కాంగ్రెస్ ప్రభుత్వం మంగళం పాడిన విషయం తెలిసిందే. ఇదే క్రమంలో ఖమ్మం జిల్లాలోని రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ ఛైర్మన్ తో పాటు సుడా ఛైర్మన్ పదవులు కూడా రద్దయ్యాయి. అలాగే తాజాగా జిల్లా కేంద్ర సహకార బ్యాంకుపై కూడా కాంగ్రెస్ పార్టీ కన్నేసినట్లు తెలుస్తోంది. కో ఆపరేటివ్ సొసైటీ పాలకవర్గం పదవీకాలం ఇంకా రెండు సంవత్సరాల పాటు ఉన్నప్పటికీ రాష్ట్రంలో అధికార మార్పిడి నేపథ్యంలో డీసీసీబీ పాలకవర్గంలో అవిశ్వాసం ప్రవేశపెట్టి పాలకవర్గాన్ని రద్దు చేయించే దిశగా కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది. రాష్ట్ర మంత్రివర్గంలో అత్యంత కీలక పదవులు ఖమ్మం జిల్లాకు దక్కడంతో కేబినెట్ లో జిల్లా మంత్రులకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సైతం ఖమ్మం జిల్లాకు చెందినవారే కావడంతో నామినేటెడ్ పదవులను తమ అనుయాయులకు ఇప్పించుకునే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నట్లు కనిపిస్తోంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2020 మార్చి నెలలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పాలకవర్గం ఏర్పడింది. ఛైర్మన్ గా కూరాకుల నాగభూషయ్య కొనసాగుతున్నారు. కాగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రిగా పనిచేసిన పువ్వాడ అజయ్ కుమార్ కు అత్యంత సాన్నిహిత్యం నేపథ్యంలో కూరాకుల నాగభూషయ్యను డీసీసీబీ ఛైర్మన్ పదవి వరించింది.

# పవన్ "ఓజి" రిలీజ్ అప్పటికి.?



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా ఇప్పుడు చేసున్న మూడు చిత్రాలు కోసం అందరికీ తెలిసిందే. దేనికదే మంచి అంచనాలు నెలకొల్పుకున్నా ఈ చిత్రాల్లో వీరమల్లు తర్వాత అనౌన్స్ చేసి స్టార్ట్ చేసిన చిత్రాలు కూడా ఉన్నాయి. మరి ఆ చిత్రాలు "ఓజి" మరియు "ఉస్తాద్ భగత్ సింగ్" లు కాగా ఈ చిత్రాలను తన ఫ్యాన్స్ సుజీత్ మరియు హరీష్ శంకర్ లు తెరకెక్కిస్తున్నారు.అయితే వీటిలో కాస్త ఎక్కువ షూటింగ్ కంప్లీట్ అయ్యిన చిత్రం దర్శకుడు సుజీత్ తెరకెక్కిస్తున్న "ఓజి". మరి ఈ సినిమా రిలీజ్ పై లేటెస్ట్ బజ్ వినిపిస్తుంది. ఈ సినిమా రిలీజ్ అయితే వచ్చే ఏడాది దసరా బరిలో ఉండొచ్చని ఇప్పుడు రూమర్స్ వినిపిస్తున్నాయి. పవన్ ఎలాగో ఎన్నికల తర్వాత ఫ్రీ కానున్నాడు దీంతో మళ్ళీ షూట్ రీస్టార్ట్ చేస్తే అప్పటికి మేకర్స్ ఆ సినిమాని సిద్ధం చేసే ఛాన్స్ ఉన్నట్టుగా ఇపుడు తెలుస్తోంది.

# వెంకీ మామ కి ఎన్టీఆర్ బర్త్ డే విషెస్!



విక్టరీ వెంకటేష్ ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ యాక్షన్ ఎంటర్టైనర్ సైంధవ్ సంక్రాంతి పండుగ సందర్భంగా జనవరి 13 న వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో గ్రాండ్ రిలీజ్ అయ్యేందుకు రెడీ అయిపోయింది. ఈ స్టార్ హీరో పుట్టిన రోజు నేడు. వెంకీ మామ పుట్టిన రోజు శుభాకాంక్షలు ఫ్యాన్స్, సినీ ప్రముఖులు స్పెషల్ బర్త్ డే విషెస్ తెలుపుతున్నారు.గ్లోబల్ స్టార్ ఎన్టీఆర్, వెంకీ మామ పుట్టిన రోజు సందర్భంగా సోషల్ మీడియా వేదిక గా విషెస్ తెలిపారు. మీ విలక్షణ నటనతో మమ్మల్ని అలరిస్తూనే ఉండాలని, ఆరోగ్యం మరియు శ్రేయస్సు తో ఆశీర్వదించబడాలి అంటూ బర్త్ డే విషెస్ తెలిపారు. ఈ పోస్ట్ వైరల్ గా మారుతోంది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం దేవర చిత్రం షూటింగ్ లో బిజీగా ఉన్నారు. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్టైనర్ పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి

# రణబీర్ రామాయణం.. బ్లాస్ట్ అయ్యే అప్‌డేట్



సంచలన విజయాన్ని ఆస్వాధిస్తున్నాడు. ఇంతలోనే తదుపరి ప్రాజెక్ట్ – నితేష్ తివారీతో రామాయణం గురించి ఆసక్తికర అప్ డేట్ అందింది. త్వరలో ఈ సినిమాని ప్రారంభించే అవకాశం ఉందనేది దీని సారాంశం. ఇటీవల ఒక సోషల్ మీడియా యూజర్ ప్రశ్నకు సమాధానంగా రణబీర్ రామాయణం ప్రారంభోత్సవం గురించి ప్రస్థావించాడు. 2024 వేసవిలో రామాయణం సెట్స్ కి వెళ్లడానికి సిద్ధంగా ఉందని రణబీర్ స్వయంగా చెప్పారని సదరు నెటిజన్ పేర్కొన్నారు. తాను వి మా నాశ్రయంలో రణబీర్ కపూర్‌తో రామాయణం గురించి చర్చి ంచి నట్లు అతడు పే ర్కొన్నా డు. ఇమ్మిగ్రేషన్ క్యూలో రణబీర్ కపూర్ కంటే ముందు నిలబడిన అతడు చయానిమల్ గురించి.. అతడి తదుపరి క్రేజీ ప్రాజెక్ట్ గురించి మాట్లాడానని తెలిపాడు. నేను బొంబాయి ట్రిప్ వెళ తున్నాను.. అతడు ఎంత అందమైన వ్యక్తి! అంటూ అతడు రణబీర్ ని పొగిడేసాడు. రా మాయణం 2024 మధ్యలో ప్రారంభమవుతుందని రణబీర్ కపూర్ తనతో చెప్పినట్లు ప్రయాణీకుడు వెల్లడించారు. రామాయణం వేసవి ప్రారంభంలో చిత్రీకరణకు వెళుతుందని చెప్పాడు. నేను అంతకు మించి ఏమీ చెప్పకూడదనే విషయం నాకు కచ్చితంగా తెలియదు. కానీ రామాయణం తారాగణం చాలా పిచ్చిగా ఉంది వావ్! బాలీవుడ్ ని 2023 నుండి తదుపరి స్థాయికి తీసుకువెళ్లే ప్రయత్నమిది... అని వరుస పోస్ట్ లలో సదరు నెటిజన్ ఎగ్జయిట్ అవుతూ రాసారు. రామాయణం షూటింగ్ ఈ ఏడాది డిసెంబరులో ప్రారంభం కానుందని గతంలో వార్తలు వచ్చాయి. కానీ తాజా సమాచారంతో ఇప్పుడు కొంత స్పష్టత వ చ్చిం ది. ఇంతకుముందు సీత పాత్ర కోసం అలియా భట్ తో చర్చలు జరుపగా డేట్స్ సంబంధిత సమస్యల కారణంగా వెనక్కి తగ్గింది. ఈ సినిమాలో కెజిఎఫ్ స్టార్ యష్ రావణుడిగా నటించే అవకాశం ఉంది. అతడిపై ఫోటోషూట్ కూడా జరిగింది. ఈ ఏడాది అక్టోబర్‌లో సన్నీడియోల్ హనుమాన్‌గా నటించే అవకాశం ఉ ందని కూడా కథనాలొచ్చాయి. అయితే దీనికి సంబంధించి ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.

# భయపెట్టే పిండం.. వాళ్ళు అసలు చూడొద్దట



శ్రీరామ్, కుశీ రవి కీలక పాత్రల్లో నటించిన హారర్ డ్రామా పిండం డిసెంబర్ 15న గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. సాయికిరణ్ దైద దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ సినిమాను కళాహి మీడియా పతాకంపై యశ్వంత్ దగ్గుమాటి నిర్మించారు. ఫస్ట్ లుక్ తోనే హారర్ ఆడియెన్స్ ను బాగా ఎట్రాక్ట్ చేసిన ఈ సినిమా ఆ తరువాత కూడా వరుస అప్డేట్స్ తో సినిమాకి మంచి హైప్ క్రియేట్ చేస్తోంది. ఇక ఈ చి త్రం ఈ వారం సెన్సార్ ఫా ర్మాలిటీలను పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డ్ నుంచి పిండం సినిమాకు సర్టిఫికెట్‌ని మంజూరు చేశారు. దీంతో సినిమా సోషల్ మీడియాలో మరింత హాట్ టాపిక్ గా మారింది. ఇప్పటికే సెన్సార్ నుంచి కొన్ని కటింగ్స్ కూడా జరిగినట్లు తెలుస్తోంది. ఇక ఇందులో భయపెట్టే సన్నివేశాలు అలాగే మరికొన్ని ఊహించని సెన్సిటివ్ సీన్స్ బలంగా ఉ ండబోతున్నాయట. ఇక గర్భిణీ స్త్రీలకు ఈ సినిమా చూడడం అసలు మంచిది కాదని పేర్కొంటూ బృందం కఠినమైన విషయాన్ని తెలిపింది. సాధారణంగా ఎలాంటి సినిమా అయినా సరే సినిమా యూనిట్ వాళ్ళు ఇలాంటి విషయాలు పెద్దగా హైలెట్ చేయరు. కానీ పిండం మేకర్స్ మాత్రం జాగ్రత్తలు చెప్పడం హాట్ టాపిక్ గా మారింది. ఈ ప్రకటన సినిమాపై ఆసక్తిని పెంచింది. నల్గొండలో జరిగిన ఒక యదార్థ సంఘటన ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రం ఆత్మలు ఆవహించిన ఇంట్లో చిక్కుకున్న మధ్యతరగతి కుటుంబం చుట్టూ తిరుగుతుంది. శ్రీనివాస్ అవసరాల మరియు ఈశ్వరీ రావు పిండమ్‌లో ఇతర కీలక పాత్రలు పోషించారు. చిత్రీకరణను జెట్ స్పీడ్ లో ఫినిష్ చేయడమే కాకుండా ప్రమోషన్స్ లోను మేకర్స్ జోరు చూపిస్తున్నారు. మునుపెన్నడూ చూడని ఒక సరికొత్త హారర్ మూవీ ఇది అంటూ దర్శకుడు చె బుతున్నారు. అలాగే ఈ చిత్రం డిఫరెంట్ టైమ్స్ లలో 1930లు, 1990లు మరియు నేటి కాలానికి తగ్గట్టుగా ఉంటుందట.

# 'బ్రహ్మాస్త్ర 2'పై 'యానిమల్' ఎఫెక్ట్

రణబీర్ కపూర్ నటించిన బ్రహ్మాస్త్ర బ్లాక్ బస్టర్ విజయం సాధించినట్టు ప్రచారమైంది. కానీ ఇది యావరేజ్ హిట్. ఈ సినిమా తర్వాత వెంటనే తూ జీతూ.. సినిమాతో రణబీర్ మరో హిట్టందుకున్నాడు. ఇప్పుడు యానిమల్ తో కెరీర్ బెస్ట్ హిట్ అందుకున్నాడు. కానీ ఇంకా బ్రహ్మాస్త్ర సీక్వెల్ గురించి మాట లేదు. నిర్మాత కరణ్ జోహార్ దీనిపై ఇంతవరకూ పెదవి విప్పలేదు. నిజానికి బ్రహ్మాస్త్ర విడుదల సమయంలో దీనిపై బోలెడంత హంగామా నడిచింది. అయితే దీనిపై కరణ్ ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తెలిసింది. అంతేకాదు బ్రహ్మాస్త్ర 2 భారీ మల్టీస్టారర్ గా చిత్రీకరించాల్సి ఉ ంటుంది. కథ డిమాండ్ మేరకు రణబీర్ తో పాటు ఇందులో రెండో పెద్ద హీరో నటించాల్సి ఉంటుంది. కానీ అలా రెండో హీరో కూడా యాడయితే బడ్జెట్ అదుపు తప్పుతుందని ఆలోచిస్తున్నారట. రెండో హీరోగా రణవీర్ ని తీసుకునే ఆలోచన ఉందని కూడా కథనాలొచ్చాయి. బహ్మాస్త్ర 2 ఆలస్యమవ్వడానికి యానిమల్ ఎఫెక్ట్ కూడా ఉందని అంటున్నారు. రణబీర్ ఇప్పుడు 1000 కోట్ల క్లబ్ ని అందుకున్నాడు. దానికి తగ్గట్టు భారీ పారితోషికం పెంచేసాడు. సుమారు 60 కోట్ల మేర డిమాండ్ చేస్తున్నాడనేది టాక్. ఒకవేళ ఇదే నిజమైతే, రణబీర్ తో పాటు నటించే పెద్ద హీరో కూడా 60కోట్లు డిమాండ్ చేసే వీలుంటుంది. దీంతో బడ్జెట్ మరింత పెద్దదవుతుంది. ఇక బ్రహ్మాస్త్ర త్రయం అంతా భారీ వీఎఫ్ ఎక్స్ మీద ఆధారపడి ఉంది కాబట్టి 500 కోట్ల లోపు బడ్జెట్ సరిపోదు.




ఇది ఆర్.ఆర్.ఆర్ కంటే ఎక్కువ బడ్జెట్ ని కోరుతుంది. అంటే బహ్మాస్త్ర 2 ని ఇద్దరు పెద్ద స్టార్లతో నిర్మిస్తే బడ్జెట్ సుమారు 600 కోట్లు పైగా అవుతుంది. అంత పెద్ద బడ్జెట్ పెడితే ఆర్.ఆర్.ఆర్ లేదా పఠాన్ తరహాలో 1000 కోట్లు అంతకుమించి వసూలు చేస్తేనే వర్కవుటవుతుంది. అలా కాకుండా ఫెయిలైతే నిర్మాత నిండా మునిగిపోతాడు. అందుకే కరణ్ ఇప్పుడు ఆచితూచి అడుగులు వేస్తున్నాడు. బ్రహ్మాస్త్ర 2 చిత్రం 2026లోపు సెట్స్ కెళ్లే అవకాశం లేదని కూడా ప్రముఖ బాలీవుడ్ మీడియా కథనం వెలువరించింది. అయితే ఇది అధికారిక సమాచారం కదు. ప్రస్తుతానికి ఊహాగానాలు మాత్రమే.

# యానిమల్ ఆల్బమ్ బిల్ బోర్డ్ జాబితాలో సంచలనంగా మారింది.




రణబీర్ కపూర్– రష్మిక మందన జంటగా సందీప్ వంగా తెరకెక్కించిన 'యానిమల్' స ంచలన విజయం సాధించిన సంగతి తెలిసిందే. టీసిరీస్ తో కలిసి సందీప్ వంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. సందీప్ వంగా స్వయంగా ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. త్వరలోనే 1000 కోట్ల గ్రాస్ క్లబ్ లో చేరనుంది ఈ చిత్రం. ఇప్పుడు టీసిరీస్ యానిమల్ ఆల్బమ్ కూడా బిల్ బోర్డ్ జాబితాలో సంచలనంగా మారింది. తాజాగా యానిమల్ నుంచి మూడు పాటలు బిల్ బోర్డ్ టాప్ 5 చార్ట్ లో చేరాయి. నేటితరాన్ని ఓ ఊపు ఊపిన యానిమల్ సాంగ్ అర్జన్ వెయిలీ ప్రతిష్ఠాత్మక బిల్ బోర్డ్ లిస్ట్ లో టాప్ –1 పాటగా నిలిచింది. ఇదే చిత్రం నుంచి టాప్ 3 పాటగా బి పార్క్ ఆలపించిన సారీ దునియా జాలా దేంగే.. సత్రంగ.. గీతం టాప్ 5 పాటగా జాబితాలో నిలిచాయి. షారూఖ్ – జవాన్ నుంచి అర్జిత్ సింగ్ ఆలపించిన చలియే..పాట టాప్ 2 పాటగా ని లవగా, టాప్ 4 పాటగా హరిహరన్ ఆలపించిన హనుమాన్ చాలీసా నిలిచింది.ఇది సిక్కు గురువుల వీరత్వానికి సంబంధించిన ఒక చారిత్రక గీతం స్ఫూర్తితో రూపొందిన పాట. ఈ పాటను హింసాత్మక సన్నివేశంలో ఉ పయోగించడంపై సిక్కుల్లో ఒక వర్గం అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. దీనిని పలువురు అలాంటి సందర్భంలో ఉపయోగించడం అభ్యంతరకరం అని చెబుతున్నారు. అయితే అర్జన్ వైలీ పాటలోని రౌద్రరసం యువతరానికి పిచ్చిగా నచ్చేసింది. ఇది సినిమా రిలీజ్ కి ముందే గూగుల్ లో మిలియన్ల వ్యూస్ తో ట్రెండింగ్ అయ్యింది. ఇప్పుడు బిల్ బోర్డ్ నంబర్ 1 గీతంగా చరిత్రకెక్కింది. అర్జన్ వైలీ పాటను బూపేందర్ బబ్బల్ ఆలపించారు.



Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989